సంపుటం 12 సంచిక 257 రిజిస్టర్ నం. H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

8—10—1959 హైదరాబాదు బుధవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

4 పేజీలు 7 నయాపైసలు

ఇండియా చైనా వివాదంపై శ్రీ అయ్యంగార్

కౌలాలంపూర్, అక్టో 7: "ఇండియా చైనాలమధ్య సరిహద్దు వివాదం శాశ్వతంగా పరిష్కారమయ్యే వీలులేదు. సరిహద్దులంటూ ఉన్నప్పుడు ఏదో తగాదాలు రావడం సహజం. అయితే ఇవి చిలికి చిలికి గాలివాన అవుకుందని మాత్రం అనుకోను" అని భారత లోక సభ స్పీకర్ శ్రీ అనంతశయనమయ్యంగార్ ఇక్కడ అన్నారు. ఉభయ దేశాలూ హింసకు పూనుకోదలచలేదనీ సమస్యల పరిష్కారానికి ఇండియా స్నేహ సంబంధాలనే వినియోగించదలుస్తున్నదనీ చెప్పారు. కామన్వెల్తు పార్లమెంటరీ సంస్థ సమావేశానికై కౌనబెరా వెళ్తూ శ్రీ అయ్యంగార్ ఇక్కడ రెండుదినాలాగారు.

బ్రిటన్ ఎన్నికలు: ఓటర్ల అనిశ్చిత స్థితి

లండన్, అక్టో 7

బ్రిటన్ అంతటా 20 వ శతాబ్దంలో 16 వ సారిగా జనరల్ ఎన్నికలు 8 వ తేదీన జరుగుతున్నాయి. ఈసారి ఎన్నికలలో చాలమంది ఓటర్లు ఎటు ఓటు చేయాలన్నదీ ఇంకా తేల్చుకోని స్థితిలోనే ఉన్నారట. అందువల్ల ప్రస్తుత కన్సర్వేటివ్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ తిరిగి గెలుస్తాడో లేక కార్మిక ప్రధానిగా హ్యూగైట్ స్కెల్ ప్రభుత్వాన్ని ఏర్పరచగలడో తెలియడంలేదు. ఒకవేళ ఏ పార్టీ అయినా కొద్దిపాటి మెజార్టీతో కలిస్తే మూడో పార్టీ లిబరల్స్ మొగ్గుమీద బట్టి కొత్త ప్రభుత్వం ఆధారపడి ఉంటుంది.

పశ్చిమ బెంగాల్‌లో వరదల వల్ల 20 లక్షల మందికి నష్టం

చైనాదురాక్రమణను ఏమాత్రం సహించం

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో శ్రీ కృష్ణమీనన్ ఉద్ఘాటన

న్యూయార్క్, అక్టో 7

భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రపంచ వ్యవహారాల చర్చలో చివరి ప్రసంగం కావిస్తూ దురాక్రమణను భారతదేశం ఎంతమాత్రం సహించలేదని చైనాకు మరోసారి హెచ్చరిక చేశారు. చైనావారు ఆక్రమించుకొన్న ప్రదేశాలనుండి ఖాళీ చేస్తేగాని వారితో రాయబారాలు జరపలేమన్నారు.

ఈ సమస్యను శాంతియుత రాయబారాల ద్వారా పరిష్కరించాలని భారతదేశం నమ్ముతున్నదని ఆయన అన్నారు. శాంతియుత పద్ధతి అంటే ఒకరికి లొంగిపోవడం కాదని చైనా గుర్తించాలన్నారు.

భారత సరిహద్దు నుండి తొలగిపోవాలని భారత ప్రతినిధివర్గం వాయకుడు చైనాకు విజ్ఞప్తి చేశారు.

అందువలన రాయబారాల అనంతరం కొన్ని పర్దుబాట్లు చేసుకోవలి. భారతదేశానికి చాల స్నేహంగా ఉండే చైనాయే యీ విధముగా దురాక్రమణకు పూనుకోవడం శోచనీయమని ఆయనన్నారు.

లావోస్‌పై అంతర్జాతీయ కంట్రోలు కమీషన్

జెనీవా ఒప్పందంలోని అన్నివర్గాల సమ్మతి లేనిదే లావోస్‌లోని అంతర్జాతీయ కంట్రోలు కమీషన్‌ను రద్దు చేయరాదని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

శిఖరాగ్ర సమావేశం ఎప్పుడు జరగాలి

ఇతర దేశాలతో చర్చించి నిర్ణయిస్తామని హెర్టర్

వాషింగ్టన్, అక్టో 7

శిఖరాగ్ర సమావేశం ఎక్కడ, ఎప్పుడు జరగాలనే విషయాన్ని ఇతర దేశాలతో సంప్రతించి నిర్ణయించవలసి ఉందని అమెరికా విదేశాంగ మంత్రి క్రిస్టియన్ హెర్టర్ విలేఖరులగోష్ఠిలో చెప్పారు.

అది జరిగే వరకూ ఈవిషయమై ఏమీ చెప్పలేనని అన్నారు.

క్యాంప్ డేవిడ్‌లో ఐసెన్‌హోవర్, కృశ్చేవ్‌ల మధ్య జరిగినచర్చలు అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడానికి చాలవనీ, దోహదము చేసినవని హెర్టర్ అన్నారు. నిరాయుధీకరణపై సాధారణ చర్చ జరిగిదన్నారు.

శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ఆరోగ్యం

అలహాబాద్, అక్టో 7

కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి సంతృప్తికరంగా కోలుకొంటున్నారు. వాళ్లు వారాలపాటు ఆసుపత్రిలో ఆయన సంపూర్ణంగా విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సలహా యిచ్చారు.

పంచాయతీ ఎన్నికలలో ప్రభుత్వ జోక్యం

గవర్నర్‌కు శ్రీ లచ్చన్న ఫిర్యాదు

హైదరాబాద్, అక్టో 7

గవర్నర్ శ్రీ భీంసేన్ సచార్ నేడు రాజభవన్‌లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘాధ్యక్షుడు శ్రీ గొల్ల లచ్చన్న [ఎం ఎల్-ఎ]తో మాట్లాడారు.

రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో పంచాయతీ ఎన్నికలలో ప్రభుత్వ జోక్యం గురించి శ్రీ లచ్చన్న గవర్నరుకు నివేదించినట్లు తెలుస్తున్నది.

ఇటీవల శ్రీ లచ్చన్న, డా॥ మురిగి చెన్నారెడ్డి ఒక సంయుక్త ప్రకటన చేస్తూ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వ అధికారులు జోక్యం కలిగించుకొంటున్నారని ఆరోపించడం పాఠకులకు విదితమే.

గవర్నర్ శ్రద్ధగా విన్నారని శ్రీ లచ్చన్న అన్నారు. తమ ఆరోపణలపై విచారణ జరుగుతున్నదనీ, నివేదిక చేసిన తరువాత గవర్నర్ ఆ విషయాన్ని విచారిస్తానని హామీ యిచ్చారనీ ఆయనన్నారు.

[ఎ.ఎన్.ఎస్.]

కరాచీలో సంచార న్యాయ స్థానాలు

అవినీతిపరులపై అప్పటికప్పుడే జరిమానాల విధింపు

కరాచీ, అక్టోబర్ 7

కొత్తగా పాకిస్తాన్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక సంచార న్యాయ స్థానాలవారు యీ వేళ కరాచీలోని పలు హోటళ్లలో పర్యటించి వ్యాపారస్తులు, హోటల్ యజమానుల దుర్నడతల్ని పట్టుకొని అప్పటికప్పుడే జరిమానాలు విధించారు. పారిశుద్ధ్యం లోపించిన హోటళ్ళవారికి కత్తి పదార్థాలమ్మే వ్యాపారస్తులకు యీ కోర్టులవారు రూ. 500 నుండి రూ. 10 వేల వరకూ జరిమానాలు వేశారు.

స్త్రీల బలాత్కార పు కేసులు, బహిరంగ స్థలాల్లో అగ్గిపుల్లలు సిగరెట్టులు కాల్చివెయ్యడం ఇతర కొద్దిపాటి నేరాలను కూడా యీ న్యాయ స్థానాలు విచారిస్తాయి.

గాంధీజీ 90 వ జయంతికి 90 గంటల నిరాహార దీక్ష

హైదరాబాద్, అక్టో 7

విశాఖపట్నం జిల్లా కొక్కిలిలోని ప్రముఖ కాంగ్రెసు కార్యకర్త శ్రీ మల్లే పెద్ది కృష్ణమూర్తి అక్టోబర్ 5 వ తేదీ ఉదయం తన 90 గంటల నిరాహారదీక్షను పూర్తిచేశారు. మహాత్మా గాంధీ 90 వ జన్మదినోత్సవ సందర్భముగా ఆయన యీ దీక్షను ప్రారంభించారు.

కేవలం గాంధీజీ పేరుచెప్పి లాభంలేదు

ఆయన ఆశయాల్ని అమలు జరపాలని ప్రజలకు డా॥ రాధాకృష్ణన్ ఉద్బోధ

మధురై, అక్టోబర్ 7

కేవలం గాంధీజీ పేరుచెప్పి కూర్చొనక ఆయన ఆశయాల్ని ఆచరణలో పెట్టవలసిందిగా ప్రజలకు ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ విజ్ఞప్తి చేశారు.

ఇటీవల ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేసిన గాంధీ మ్యూజియములో ప్రసంగిస్తూ డా॥ రాధాకృష్ణన్ యిలా అన్నారు: "మనం గాంధీజీ పేరు చెబుతుంటాం కాని ఆయన ఆదర్శాల్ని పాటించము. మనం నిరాడంబరత, పొదుపు పాటించము. అందువలన మనం ఉన్నత స్థాయికి రావలసిఉంది. మనం చాల శ్రమిస్తున్నాం, కాని ఆదర్శం దూరంగానే ఉంది. మన నిత్యజీవనంలో గాంధీజీ సూత్రాల్ని ప్రవేశపెట్టడానికి ఎక్కువపని చేయలేదు."

గాంధీజీ ప్రజలకు నిర్భయత నేర్పాం అహింసను ప్రబోధించారు. ఇరవయ్యవ జనీయమైన నినాదాలు. అవినీతుతూర్పు ఖండానికి గాని యిటు పశ్చిమ సీమకు గాని పరిమితమైనవి కావు.

శాస్త్రీయ విజ్ఞానం, ఆధ్యాత్మిక విజ్ఞానం ఒకదానితో ఒకటి ఉండాలని ఆయనన్నారు. కేవలం శాస్త్రీయ విజ్ఞానమే ఉంటే మనస్సు పరిపక్వం కాదు. సాంకేతిక విజయాలు మానవ జీవుల వికాసాన్ని హరింపజేయలేవు.

రావల్పిండిలో 27న అయూబ్ఖాన్ "దర్బార్"

కొత్త రాజధానిలో విప్లవ దినోత్సవ వేడుకలు

కరాచీ, అక్టోబరు 7

పాకిస్తాన్‌లో ఏడాదిక్రితం సైనిక విప్లవం సంభవించింది. యీ నాడే; కాని అధికారపూర్వకంగాగాని అనధికారికంగాగాని నేడేమీ విప్లవదినోత్సవంజరుపబడలేదు. ఈవిప్లవానికధిపతిగా జనరల్ అయూబ్‌ఖాన్ పాక్ అధ్యక్షుడయిన 27 వ తేదీకి యీవిప్లవ దినోత్సవం జరుప నిశ్చయించబడింది

అదేరోజునుండి పాకిస్తాన్ రాజధాని రావల్పిండి వద్దకు మార్చబడుతుంది. ఆ కొత్త రాజధానిలోనే విప్లవదినోత్సవం జరుగుతుంది. కరాచీనుండి రావల్పిండికి ప్రత్యేక రైళ్ళు 21 వ తేదీ నుండి నడుస్తాయి. పాక్ అధ్యక్షుడు మంత్రులు 24 వ తేదీకి అక్కడికి చేర్తారు.

రావల్పిండిలో 27 వ తేదీన జనరల్ అయూబ్ ఖాన్ దర్బార్ తీరుస్తాడు.

ఒరిస్సా - బెంగాల్ ఆహారమండలి

ప్రతిపాదనకు శ్రీ సురేంద్ర మహంతి ఎం. పి. వ్యతిరేకత

కటక్, అక్టోబర్ 7

ప్రధాని నెహ్రూ ఆహారకమిటీ సభ్యుడైన శ్రీ సురేంద్ర మహంతి [ఎం-పి-] ఒరిస్సా- బెంగాల్ లమధ్య స్వేచ్ఛగా తిండిగింజల రవాణాకు అవకాశమిచ్చేటట్లు సమష్టి బియ్యం కోటాను ఏర్పాటు చేయాలనే కేంద్ర ఆహారశాఖ నిర్ణయానికి వ్యతిరేకత తెలిపారు.

శ్రీ మహంతి ఒరిస్సా మిశ్రమంత్రివర్గంలోని గణతంత్ర పరిషత్ పార్లమెంటరీబోర్డు అధ్యక్షుడుకూడ ఒరిస్సా ముఖ్యమంత్రి యీ ప్రతిపాదనకు అంగీకరించడం శోచనీయమని ఆయనన్నారు.

దివ్య జీవన సమాజము తరపున 8 వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి గం. 7 30 నిముషాలవరకు బాలాజీ భవనమందు సత్సంగము జరుపబడును. శ్రీ స్వామి శివానంద నగ్న స్వతి వారి గ్రామఫోను రికార్డులు వినిపింపబడును.

ఇంకా కొన్నిచోట్ల తీవ్రపరిస్థితి, 50 మంది మృతి

పూర్తినష్టం అంచనా కట్టడానికి వీలులేని వాతావరణం

కలకత్తా, అక్టోబర్ 7

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఇటీవలి తుఫాను, వరదలు, అతివృష్టి ఫలితంగా 50 లక్షల మంది నష్టపోయారు. ఇతర ఆస్తి నష్టాల విలువ అంచనా కట్టడానికి వీలులేని స్థితిలోనే ఇంకా వరదప్రాంతాలున్నాయి. చనిపోయినవారిసంఖ్య అనధికారికంగా 50 అని అంటున్నారు, కాని అధికార వర్గాల ద్వారా మృతుల సంఖ్య 32 అని తెలిసింది.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి.సి.రాయ్ నేడు విలేఖరులతో మాట్లాడుతూ దామోదరనదీ డాంలు ఉడడంవల్ల కొంతైనాభీకత్వ పరిస్థితి తప్పిందనీ లేకుంటే ఇంకా ఎంతో నష్టం సంభవించేదనీ అన్నారు. ఈడాముల నిర్మాణమప్పుడు లెక్కకు తీసుకున్న 1913 నాటి వర్షపాతం కన్న యిప్పటి వర్షపాతం అధికంగా ఉన్నదని డా॥ రాయ్ చెప్పారు.

మిడ్నాపూర్, బుర్‌ద్వాన్, హుగ్లీల్లో వరదనీరు నెమ్మదిగా తగ్గుతున్నదనీ ముర్షిదాబాద్, నదియాల్లో మాత్రం పరిస్థితి ఇంకా తీవ్రంగానే ఉందనీ జాతీయ వార్తాసంస్థవల్ల తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌లో వరదల పరిస్థితిని పరిశీలించి శాశ్వత నిరోధక పథకాలాలోచించేందుకు రాష్ట్రం కోర్కెపై కేంద్ర ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ రేపు కలకత్తా వస్తున్నారు.

ఈవేళ రెండు ఐ.ఎ.ఎఫ్. విమానాలు హౌరా, హుగ్లీ, బుర్‌ద్వాన్, ముర్షిదాబాద్, నదియా ప్రాంతాల్లోని వరదపీడితులకు ఆహారపు ప్యాకెట్లు పడవేశాయి. రేపే విమానాలు కాందిసల్ డివిజన్‌లో ఆహారపు ప్యాకెట్లు అందజేస్తాయి.

పశ్చిమ బెంగాల్ వరదబాధితులకు సహాయం చేసే నిమిత్తం అంత కృషినీ సమీకరించే ఉద్దేశంతో హిందూ మహాసభ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ అధ్యక్షతన ఒక అనధికార సహాయకసంఘం యీరాత్రి ఏర్పాటైంది. 124 సదర్మతుల్లో వీధి కలకత్తా 13; చిరువామాకు పరైవాసాయపడాల్సిందిగా విజ్ఞప్తి జరిగింది

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ సభ్యుల ప్రవర్తన

కమ్యూనిస్టులప్రవర్తనపట్లకూడా కమ్యూనిస్టు పార్టీ విచారం

త్రివేండ్రం, అక్టో 7

ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో సభ్యులు-కమ్యూనిస్టులతోసహా-అవలంబించిన ప్రవర్తనపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ విచారాన్ని వ్యక్తం చేస్తున్నట్లు కేరళ కమిటీ కార్యదర్శి శ్రీ గోవిందన్ నాయర్ వేడన్నారు.

చైనాకు ప్రధాని నెహ్రూ ఇటీవలరాసిన లేఖను గురించి కమ్యూనిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం మీరటలో నవంబరు 10 వ సమావేశమై పరిశీలించ గలదన్నారు. కేంద్ర కార్యవర్గం నవంబరు 7 వ సమావేశమవుతుంది.

ఇండియా-చైనా స్నేహ బంధాలు దృఢపడాలి

నెహ్రూకు చౌఎన్‌లై తంతి

న్యూఢిల్లీ, అక్టో 7

అనాదిగా ఉన్న ఉభయ దేశాల స్నేహసంబంధాల చరిత్రలో ఒక దుర్ఘటనవంటిదే- ఇటీవలి సరిహద్దు వివాదంఅని చైనాప్రధాని చౌఎన్‌లై ప్రధాని నెహ్రూకు ఒకతంతిలోపంపుతూ పేర్కొన్నాడు. ఉభయ దేశాల సంయుక్త కృషి మూలంగా చైనా, భారత ప్రజల స్నేహం పెంపొందగలదని ఆశిస్తున్నానని చౌఎన్‌లై వారాడు-

చైనా ప్రజారిపబ్లిక్ దళము వార్షికోత్సవానికి ప్రధాని నెహ్రూ పంపిన శుభసందేశానికి జవాబు తంతిలో చౌఎన్‌లై పై అభిప్రాయం వెల్లడించారు-

గజ్వేలుకు ప్రిఎక్స్‌టెన్షన్ బ్లాకు

సంగారెడ్డి, అక్టోబర్ 7

గజ్వేలుకు ఒక ప్రిఎక్స్‌టెన్షన్ బ్లాకును 2 వ తేదీనుండి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది ఈ బ్లాకు కిందికి 77 వేల మంది జనాభా గల 85 గ్రామాలు వస్తాయి.

విజయ దశమి ధ్వజారోహణోత్సవము ఆశ్వయుజ శు॥ 10 అదివారమునాడు కాచిగూడ ఆర్యవ మాజ బృందముచే జరుపబడును. బృహత్ యజ్ఞం పండిత గణేశ ప్రసాద్ వేద, భజన పండిత కిశన్ ప్రసాద్‌చే ఉపన్యాసము కూడా జరుగును.

జీవితభీమా కార్పొరేషన్ జరిపిన వ్యాపారం

ఈ యేడాది మొదటి 9 నెలల్లో గత యేడాదిలోకన్న 34 కోట్లు అధికం

న్యూఢిల్లీ, అక్టోబర్ 7

ఈయేడాది మొదటి తొమ్మిది నెలల్లోనూ జీవిత భీమా కార్పొరేషన్ 252 కోట్ల మేరకు వ్యాపారం ప్రతిపాదించి 176 కోట్ల మేరకు వ్యాపారాన్ని పూర్తిచేసింది. 1958 లో ఇదే వ్యవధికి ప్రతిపాదిత వ్యాపారం 192 కోట్లు, పూర్తి అయిన వ్యాపారం 141 కోట్లు ఉంది. ఈవిషయాన్ని నేడు కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. ఏ. గోపాల కృష్ణన్ వెల్లడిస్తూ దేశంలో ఇంకా భీమా దృక్పథం లేని ప్రాంతాలున్నాయనీ భీమా చేయగల ప్రతికుటుంబాన్నీ భీమాపథకం క్రిందికి తెచ్చేట్లుగా వ్యాపారాన్ని విస్తృత పరచగలమనీ పేర్కొన్నారు.

ప్రస్తుతం జీవిత భీమా కార్పొరేషన్ వారు జనతాపాలసీ పథకం ఎలా పనిచేసినదీ సమీక్షిస్తున్నారని ఆయన తెలిపారు

జనతాపాలసీలవల్ల అధికఖర్చు

జనతా పాలసీ పథకాన్ని మొదటి యేడాది అమలు పరచడంలో ప్రీమియంలద్వారా ఆదాయంకన్న దాని అమలునకైన ఖర్చు ఎక్కువగా ఉన్నమాట వాస్తవమని శ్రీ గోపాల కృష్ణన్ తెలిపారు. భారీపారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికుల జీతాలు హెచ్చుగా ఉండడంతో వారు మామూలు పాలసీలనే కోరతూ వచ్చారుగాని జనతాపాలసీల్ని కోరలేదట.

వ్యాపారంలో సగభాగం వచ్చే ప్రాంతం

జీవిత భీమాకార్పొరేషన్ వారు లక్షమంది జనాభాకన్న తక్కువ జనాభా ఉన్న ప్రాంతాలన్నింటినీ గ్రామ ప్రాంతాలుగా పరిగణించారు. కాగా కార్పొరేషన్ వ్యాపారంలో సగభాగం యీ ప్రాంతాలనుండే లభిస్తున్నదట.

శక్తికిమించిన లక్ష్యం

ఐదేళ్ళలో వెయ్యికోట్ల మేరకు వ్యాపారం చేయాలని టార్గెటు నిర్ణయించబడిందేగాని యీ నిర్ణయం ప్రజల్లోగల భీమాచేయగలశక్తికి అనుగుణమైనది కాదని శ్రీ గోపాలకృష్ణన్ చెప్పారు-

తృతీయప్రణాళికలో చిన్నతరహా పరిశ్రమలకై 200 కోట్లు

ఉపసంఘం సిఫార్సుకు బోర్డు ఆమోదం

పూరీ, అక్టోబరు 7

తృతీయ ప్రణాళికలో చిన్నతరహా పరిశ్రమలనిమిత్తం మొత్తంగా దాదాపు 200 కోట్లు కేటాయించబడాలని ఉపసంఘం సిఫార్సును అఖిలభారతచిన్నతరహా పరిశ్రమలబోర్డు ఇక్కడసమావేశమై అంగీకరించింది.

తృతీయ ప్రణాళికలో చిన్నతరహా పరిశ్రమలను గురించి సిద్ధాంతీకరించేందుకు యీ సంవత్సరాంతం లోగా నివేదిక అందజేయాలని ఆదేశిస్తూ ఒక ఉపసంఘం ఏర్పాటు చేయబడింది.

నెలాఖరుకు బొంబాయి సమస్యపై నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 7

బొంబాయి రాష్ట్ర భవిష్యత్తునుగూర్చి హైకమాండు యీ నెలాఖరులోగా నిర్ణయానికి రాగలదని ఇక్కడి కాంగ్రెసు వర్గాల్లోని సూచనలనుబట్టి తెలుస్తున్నది.

అయితే యీ అంశాన్ని ఎవరూ ధృవపరచలేదు.

బొంబాయి విశాలజనసమస్యపై కాంగ్రెసు అధ్యక్షురాలికి పనాయకంగా ఉండేదుకు కార్యవర్గం ఏర్పరచిన 9 మందిసభ్యులఉపసంఘం మొట్టమొదటి సమావేశం 9 వ తేదీన జరుగుతుంది. ఆరోజనే కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి మహారాష్ట్ర ప్రాంత పర్యటనకు వెళ్తారు. ఆమెతన పర్యటనను 15 వ తేదీన ముగించుకొని వచ్చినవిమ్మట మళ్ళీ ఉపసంఘ సమావేశం కాగలదు.

విద్రోహకరచర్యవల్ల మద్రాసు మెయిలుకు ప్రమాదం

ఆగస్టు 20 సంఘటనపై రైల్వేల ఇన్‌స్పెక్టర్ నివేదిక

న్యూఢిల్లీ, అక్టో 7

దక్షిణరైల్వేలో చిరగంజాం-ఉప్పుగుండూరు స్టేషన్లమధ్య ఆగస్టు 20 వ తేదీ రాత్రి మద్రాసు మెయిలు పట్టాలు తప్పిన ప్రమాదానికి కారణం విద్రోహకర చర్యయే అని రైల్వేల ఇన్స్‌పెక్టర్ [తెంగుళూరు] కాంగ్రెసు కార్యాలయ నివేదికలో తెలిపారు.

ఆ ప్రమాదంలో 9 గురు గాయపడ్డారు.

మున్నూరుకాపు కేంద్రయువక మండలి కార్యాలయము [మున్నూరుకాపు భవనము, ఇసామియాబజారు]లో 8 వ తేదీ సాయంత్రం 6-30 లకు స్థానిక సంఘ [లక్షీ] అధ్యక్షులు మరియు కార్యదర్శుల సమావేశము జరుగును.

పండుగలకు మరియు నిత్యకృత్యములకు

మీ అభిరుచులకు తగిన దుస్తులు

RAM DRESSES
రామ్ డ్రెసెస్

* అందమునకు.
* ఆకర్షణకు.
* మన్నికకు.

మంచిరకపు వస్త్రముకుండి నిపుణులైన పనివారలచే తయారుచేయబడినవి.

పురుషులకు మరియు పిల్లలకు అన్నిసైజులలో, అనేక రకములలో లభించును.

దసరా అమ్మకము

రామ్ డ్రెసెస్
సుల్తాన్‌బజార్ క్రాస్, హైదరాబాద్.
(A: A.)

కరాచీలో సంచార న్యాయ స్థానాలు

అవినీతిపరులపై అప్పటికప్పుడే జరిమానాల విధింపు

కరాచీ, అక్టోబర్ 7

కొత్తగా పాకిస్తాన్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక సంచార న్యాయ స్థానాలవారు యీ వేళ కరాచీలోని పలు హోటళ్లలో పర్యటించి వ్యాపారస్తులు, హోటల్ యజమానుల దుర్నడతల్ని పట్టుకొని అప్పటికప్పుడే జరిమానాలు విధించారు. పారిశుద్ధ్యం లోపించిన హోటళ్ళవారికి కత్తి పదార్థాలమ్మే వ్యాపారస్తులకు యీ కోర్టులవారు రూ. 500 నుండి రూ. 10 వేల వరకూ జరిమానాలు వేశారు.

స్త్రీల బలాత్కారపు కేసులు, బహిరంగ స్థలాల్లో అగ్గిపుల్లలు సిగరెట్టులు కాల్చివెయ్యడం ఇతర కొద్దిపాటి నేరాలను కూడా యీ న్యాయ స్థానాలు విచారిస్తాయి.

పరతులు లేని ఆర్థిక సహాయం

ఎవరినుండివచ్చినా స్వీకరిస్తామని భారతార్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్

న్యూయార్క్, అక్టో 7

భారత ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ యిక్కడ విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ భారతదేశం ఎట్టి పరతులూలేని ఆర్థిక సహాయాన్ని మాత్రంఎవరినుండి వచ్చినా స్వీకరిస్తుందన్నారు. అయితే స్వాతంత్ర్యమూ, సౌభాగ్యమూ అనే పర్యవసానాన్ని పొందాలన్నదే ఇండియా కోరుకుంటున్నదనీ అన్నారు.

సోవియటు ఆర్థిక సహాయం వెనుక సోవియటు రాజకీయజోక్యంఉంటూనే ఉంటుందని అంతర్జాతీయ వ్యాపార సంస్థ అధ్యక్షుడు అర్థర్ వాట్సన్ చెప్పిన అంశం పైవ్యాఖ్యానించమని కోరగా ఎట్టి పరతులూ లేనంతకాలం ఎవరినుండి ఆర్థిక సహాయం వచ్చినా స్వీకరిస్తామని స్వాతంత్ర్యానికి భంగం కలిగితే ఆర్థికాభివృద్ధినే త్యజిస్తామనీ శ్రీ దేశాయ్ అన్నారు. ఆ రెండిటిలో ఒక దానిని ఎన్నుకోవలసివస్తే తప్పకుండా స్వాతంత్ర్యాన్నే ఎన్నుకొంటామన్నారు.

పంట ఉత్పత్తిలో గుడివాడ ప్రాంత ప్రాధాన్యం

బహిరంగసభలో గవర్నర్ హర్షం

గుడివాడ, అక్టో 7

ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన సచార్ తమ కృష్ణా జిల్లా పర్యటన సందర్భంగా 5 వ తేదీన గుడివాడను సందర్శించారు.

ఆసాయంత్రం స్థానిక హోమియోపతి కళాశాల ఆసుపత్రిని గవర్నరు సందర్శించారు. అచ్చట వారు రోగులను విద్యార్థులను కలిసి ముచ్చటించారు. రోగులకు పండ్లు మొదలగువాటి కొరకు రు 100 లను విరాళంగా ఇచ్చారు. తరువాత పట్టణ మునిసిపల్ కమిటీ గంగామహాల్ టాకీసులో ఏర్పాటుచేసిన బహిరంగసభలో పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా మొత్తంలో గుడివాడ ప్రాంతం పంట ఉత్పత్తిలో మిన్నఅయినందుకు గవర్నరు తమ ప్రసంగంలో హర్షం వెలిబుచ్చారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలుకూడా ప్రయోజనం పొందడానికి వీలుగా ఉత్పత్తిని మరింత పెంపొందించవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. దారిద్ర్యం అరికట్టడానికి యీనాడు దేశమంతటా సమరం సాగుతున్నది. ఈదుష్టశక్తుల నిర్మూలనకు ప్రతి దేశభక్తుడూ సన్నద్ధుడు కావాలి అని గవర్నరు అన్నారు.

మనం మనదేశంలో ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్నాం. ప్రపంచమంతా మనమీద దృష్టిని కేంద్రీకరించింది ప్రజాస్వామ్యాన్ని ఫలప్రదంచేసి ప్రపంచమంతటా భారతఖ్యాతిని పెంపొందించవలసిన బాధ్యత ఇప్పుడు మనమీద ఉన్నదని గవర్నరుఅన్నారు.

దసరాకు నూతన స్టాకు వచ్చినది.



జాతీయాదాయంలో 6.8 శాతం పెరుగుదల

1958-59వ సంవత్సరపు తాత్కాలిక అంచనాలు

న్యూఢిల్లీ, అక్టో 7

కేంద్ర గణాంక సంస్థవారు ప్రస్తుతం అత్యధికమైన వివరాలపట్టి తాత్కాలికంగా తయారుచేసిన అంచనాల ప్రకారం భారత దేశపు వాస్తవిక జాతీయ ఆదాయం 1957-58 లో కంటే 1958-59 లో నూటికి 6.8 వంతులు పెరిగినట్లు మంత్రివర్గ కార్యదర్శి కార్యాలయం పత్రికా ప్రకటన చేసింది. ఆ ప్రకటనలో ఇంకా ఇలా ఉంది:- ఈ మొత్తం పెరుగుదలలో నూటికి 50 వంతులు అచ్చంగా ఒక్క వ్యవసాయం వల్లనే సమకూడింది. తక్కిన 18శాతం పెరుగుదలమిగతా రంగాలన్నిటా కలిపి లభించింది. ఈ ప్రస్తుత అంచనాలు అసంపూర్ణమైన వివరాలు ఆధారంగా తయారుచేసినవి కావడంచేత వాటిని తాత్కాలికమైనవిగానే పరిగణించాలి. వచ్చే ఏప్రిలులో జాతీయాదాయాన్ని గురించి వెలువరించే వార్షిక పత్రంలో వాటిని అవసరమయితే సవరించడం జరుగుతుంది.

ఇద్దరు పిల్లల కాల్చిచంపి ఆత్మహత్య చేసుకొన్న పోలీస్ ఉద్యోగి

ఆగ్రా, అక్టో 7

ఆగ్రాలోని లాహామండి ప్రాంతపు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ అలివలీ వయస్సు 43 సంవత్సరాలు తన ఆరుగురు పిల్లలను రివాల్వర్‌తో కాల్చి తర్వాత తాను ఆత్మహత్య చేసుకున్నాడు- రివాల్వర్ దెబ్బతిన్న పిల్లలలో ఇద్దరు మరణించారు- మిగతా వారి పరిస్థితి తీవ్రంగా ఉన్నది- ఈ సంఘటన జరిగినప్పుడు అతని భార్య మరియు ఇద్దరు కూతుళ్లుబంధువుల ఇంటికి వెళ్ళారు-

వేలం అమ్మకము

హుసేనిఆలమ్ నుండి దూద్ బౌలికెళ్ళు సిమెంటురోడ్డుపై కుర్షీద్ గంజ్ వద్దగల శ్రీ కుర్షీద్ జా ఎస్టేటుయొక్క 29 మర్లీలు, సి. ఎస్. నెం 14 of 1958 ప్రకారం హైకోర్టు ఉత్తరువు ననుసరించి 11-10-59 ఆదివారము ఉ. 10-00 గం॥ వర్తికి మళ్లీ విడిగా వేలం వేయబడును.

జె. మూసా & సన్స్,
అక్షనీర్స్.

డాక్టరుగా ఉండండి

గృహంలో వుండి, పోస్టల్ ట్యూషన్ ద్వారా గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీనుండి డిప్లొమా సర్టిఫికెట్టు పొందవచ్చును- ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి:-
Indian Institute of Homeopathy.
(W-20) Goal bagh,
AMRITSAR

4 వ సంయుక్త వారము
అనుపమ చిత్రావారి
సంతాన

కా॥ రాజేంద్రకుమార్, శామివికపూర్, నజీర్ హుస్సేన్, చోద్యమైన లేలిఅమ్మని, డేవిడ్ సూతన నటుడు రీటా రాయ్-
జమ్ ఖుద్ మహల్
హైదరాబాద్.
చిత్ర
సికింద్రాబాద్.
ఆటలు: 6.30, 9-30 గం॥
కవితా పిక్చర్స్ లిమిటెడ్.
[Trupix]

వికారి సం॥ ఆశ్వయుజ శు॥ సప్తమి
రా 10-50 మూల రా 7-21
సా వ 5-51 మొ 7-21 వరకు
తె వ 4.29 మొ 6-0 వరకు
(శాలివాహన శకము: 16-7-1881)
1959 అక్టోబరు 8 గురువారము.

ఆలోచించబడే అంశం

"భూమిహీనుడైన వ్యక్తియే మతమునకు, జాతికి, సంప్రదాయమునకు చెందినవాడైనను అతనికి భూమి లభించవలసినదే! ఏవిధమైన షరతును ఆమోదించను. భూమి కావలెను అని కోరు వ్యక్తికి వ్యవసాయము చేయుట తెలియునా? లేదా? అని మాత్రమే యోచించబడును."

— వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 అక్టోబర్ 8
గురువారము

శ్రీ నెహ్రూ ఉద్ఘాటన

చైనా ప్రధానికి శ్రీ నెహ్రూ పంపిన సమాధానము ఇండియా - చైనా సరిహద్దు సమస్యలను చక్కగా వివరించుటయేకాక తత్ సంబంధమైన అన్ని విషయాలను దాపరికము లేకుండ, యుక్తియుక్తముగా వివరించుచున్నది. ఇండియా పక్షాన చెప్పవలసిన సంగతులన్నియు ఈ సమాధానములో వివరింపబడినవి. ఇందులో చేర్చవలసిన విషయాలు ఇంకను యేమియు లేవని చెప్పవచ్చును. దీనిపైన తన వైఖరి యేమిటో వివరించవలసిన బాధ్యత చైనా ప్రభుత్వముమీద కలదు. చైనా ధోరణిని పరిశీలించినచో, యీ సరిహద్దు వివాదము సత్వర భవిష్యత్తులో పరిష్కారమగునట్లు తోచుటలేదు. పెకింగులో భారత రాయబారి తనను యెన్ని మారులు కలుసుకొనదలచినప్పటికిని, చైనా ప్రధాన మంత్రి అందుకు అవకాశము యీయకపోవుట సాధారణ మర్యాదకు భంగకరమేగాక, చైనా విపరీత ధోరణికి సూచకముగాగూడ నున్నది.

భారతదేశానికి టిబెటుతో గల సరిహద్దు యేనాడో నిర్ణయమైపోయినది. ఈ విషయమై ఇంతకు పూర్వము యే పరిపాలన యందును యెటువంటి అభిప్రాయభేదము కలుగలేదు. చరిత్ర, భూగోళము, పరంపరాగతమైన సంప్రదాయము యీ సరిహద్దును స్థిరపరచుచున్నవి. అదేవిధముగా ఇండియా - చైనా దేశాలమధ్య సరిహద్దుకుగూడ మక్‌మోహన్ రేఖయే ముఖ్య ప్రాతిపదికగా నున్నది. టిబెట్ - చైనా దేశాల మధ్య సరిహద్దు విషయమై ఒక వేళ యేమైన అభిప్రాయభేదాలు యెన్నడైన కలిగినచో కలిగియుండవచ్చును. కాని యే కాలమునందును గూడ ఇండియా-చైనా సరిహద్దు విషయమై అభిప్రాయభేదాలు కలుగలేదు. ఉభయముగా స్థిరపడిన మక్‌మోహన్ రేఖయే యీనాడు ఉభయ దేశాలమధ్య సరిహద్దు. భారతదేశము దీనినే పాటించగలదు. చైనా దురాక్రమణ వాంఛకు తలయొగ్గి, భారత ప్రాంతాలను చౌ. ఎన్-లై గారికి కానుకగా నిచ్చుట సాధ్యము కాజాలదు.

సిక్కిం, భూటాన్‌ల విషయములో చైనా ప్రధానమంత్రి గావించిన ప్రస్తావనలయందు గూడ దురాక్రమణ వాంఛ యొక్క కంపుగొట్టుచున్నది. ఇండియా - భూటాన్‌ల మధ్య జరిగిన ఒడంబడికలు సుప్రసిద్ధమైనవి. ఈ ఒడంబడికల ప్రకారము భూటాన్ విదేశాంగ వ్యవహారాల నిర్వహణ బాధ్యత పూర్తిగా భారత ప్రభుత్వము వహించుచున్నది. సిక్కిం విషయమునగూడ ఇదేవిధముగా విదేశాంగ వ్యవహారాలను నిర్వహించుటయేగాక అంతరంగిక పరిపాలనమీదగూడ భారతప్రభుత్వము అధికారము గలిగియున్నది. సుప్రసిద్ధమైన యీ సత్యమును తల్కిందులు గావించి, యీ ప్రాంతాలను కబళించుటకై చైనాజేయు ప్రయత్నాలను సర్వవిధముల యావచ్ఛక్తితో నిరోధించుట జరుగగలదని తమ సమాధానములో భారత ప్రధాని శ్రీ నెహ్రూ సముచితముగా హెచ్చరించియున్నారు.

ఇప్పటివరకు సరిహద్దుమీద భారత భూభాగములోని నాలుగు వేల చదరపు మైళ్ళ భూభాగమును చైనా సైన్యము దురాక్రమణ గావించినది. ఏ ప్రభుత్వమైనను దీనిని సహింపజాలదు. భారత ప్రభుత్వము యీ ప్రాంతాలను చైనా దేశానికి నజరానా యిచ్చుట జరుగదు. అందుచేత భారత భూభాగములో చైనా సైనిక కేంద్రాలు తత్ క్షణమే ఉపసంహరించబడవలెను. బెదిరింపులను, బలప్రయోగ ప్రయత్నాలను, సైనిక ప్రదర్శనాలను చైనా ప్రభుత్వము విరమించుకొనవలెను. ఈ ఉపసంహరణ, యీ విరమణ జరుగనంతవరకు చైనా ప్రభుత్వముతో యెటువంటి సంప్రదింపులకు అవకాశములేదని భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ స్పష్టముగా చెప్పియున్నారు. దురాక్రమణతో, అన్యాయముతో సమాధానపడుట సాధ్యము కాజాలదు. సైనిక బలముయొక్క అహంకారానికి తల యొగ్గుట సాధ్యము కాజాలదు. పరదేశ దురాక్రమణను భారత ప్రభుత్వము, భారత ప్రజలు యావచ్ఛక్తితో యెదుర్కొనగలరు. ఈ సందర్భమున పంపిన సమాధానములో భారత ప్రధాన మంత్రి సర్వ విషయాలు సమగ్రముగా, సహేతుకముగా, స్పష్టముగా వివరించినారు.

పంచాయత్ కమిటీలలో అవకతవకలపై విమర్శ

హైదరాబాద్, అక్టో 7

ఈనెల 2 వ తేదీనుండి వాలుగు వరకు విజయవాడలో సమావేశమైన రాష్ట్ర కమ్యూనిస్టుకమిటీ కార్యవర్గం పంచాయత్ ఎన్నికలలో అధికార పక్షం విజయానికి ప్రభుత్వ యంత్రాంగము ఉపయోగించుకొన బడుతుండటాన్ని తీవ్రంగా విమర్శించింది ఈ విధంగా ఎన్నికలు బూటకం చేయబడినాయని ఈ కార్యవర్గం పేర్కొన్నది. లంచగొండితనం, ఓట్లుకొనడంహింసాచర్యలు కాంగ్రెసు పక్షీయులు చేశారని ఈ కార్యవర్గం ఆరోపించింది

వరద ప్రాంతాల వారికి విమానాలద్వారా ఆహారం ప్యాకెట్లు

కలకత్తా, అక్టో 7

బుర్ద్వాన్, ముర్షిదాబాద్, వాడియా జిల్లాలలో వరదలందు చిక్కుకొన్న ప్రజలకు విమానాల ద్వారా ఆహారం ప్యాకెట్లు అందచేయబడుతున్నవి. వరద ప్రాంతాలలో రెండు వేలమంది చిక్కుకొని ఉన్నారు.

ఈ మధ్య పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబ్లీహాలులో ఆంధ్రప్రదేశ్ షికార్ క్లబ్ ఆధ్వర్యంలో వన్యజీవజాల రక్షణ వారోత్సవానికి రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన సచార్ ప్రారంభోత్సవం చేశారు. ఈ చిత్రంలో క్లబ్ అధ్యక్షులు శ్రీ రాజా విస్సూరు రామచంద్రారెడ్డి గవర్నర్ ప్రభృతులు కలరు.

అడవుల రామణీయకతకు వన్యమృగాల రక్షణ అవసరం

షికార్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ వి. రామచంద్రారెడ్డిగారి ప్రసంగం

హైదరాబాద్, అక్టోబర్ 7

ఆంధ్రప్రదేశ్ షికార్‌క్లబ్ అధ్యక్షులు రాజా విస్సూర్ రామచంద్రారెడ్డిగారు వన్యజీవజాల రక్షణవారోత్సవ సందర్భంగా జూబ్లీహాలులో జరిగిన తొలినాటి కార్యక్రమంలో ప్రసంగిస్తూ అడవిజంతు సంరక్షణ పరిపోషణ అవశ్యకతనుగూర్చి నొక్కి వక్కాణించారు. మొంతవరకైతే అందరు కనికరించి పూనుకొనరో అంతవరకు నోరులేని ఈ జీవజంతువులు అభివృద్ధి చెందజాలవని అభిప్రాయపడినారు. రాష్ట్ర ఆటవిక శాఖ అధికారులు ప్రతి సంవత్సరము అడవిజంతువుల వధకుఅనుజ్ఞాపత్రములు వేట నిమిత్తము ఇస్తూవుంటారని వీనిని ప్రత్యేకముగా క్రూరజంతువుల వేటకొరకే ఇవ్వడం తగురని అన్నారు. ప్రస్తుతం ఒక అంశం గమనింపవలసి ఉన్నది. వేటపల్లి అడవులలోగల సాధు జంతువులసంఖ్య రోజురోజుకు తగ్గి ఇవి అపురూప మవుతున్నాయి. కొంత కాలానికి పరిస్థితులీవిధంగానే ఉంటే వీని సంతతి నామరూపాలు లేకుండా పోగలదు- కనుక వీని చరిత్ర గడచిపోయినదో చూచుకొనవలసిన పరిస్థితి ఏర్పడగలదు- ఎంతవరకైతే సాధుజంతువుల అభివృద్ధికి ఎక్కువ ఆసక్తి కనబరచనో అంతవరకు వాని అభివృద్ధికూన్యము ప్రజలు వేటపేరున అక్రమంగా జంతువుల వధించకుండా ఉండాలని జీవకారుణ్య భావంతో వ్యవహరించి వానిపై దయచూపాలని ఆటవీశాఖ అధికారులతో అడవి జంతువుల పరిరక్షణలో సహకరించాలని నేను కోరుతున్నాను. అడవులు అడవి జంతువులు బాగా వర్ధిల్లితేనే అడవులశోభ హెచ్చుతుంది. ప్రకృతి రామణీయకత పెరుగుతుంది పృకృతి ఇచ్చిన ఈజంతు సంపదను మనం పరిపోషించుకొనవలెను-

ప్రతి ఒక్కరు అడవి జంతువుల రక్షణ తమ కర్తవ్యంగా విధిగా భావించాలి. భూతదయను ప్రదర్శించాలి-

ఆహార ధాన్యముల ఇబ్బందులు

శ్రీ వేంకటేశ్వరగుప్త అధ్యక్షతన గ్రామ ప్రజల చర్చ

పదాశివపేట, అక్టో 7

4-10-59ఆదివారమువాడు మెదక్ జిల్లా సంగారెడ్డి తాలూకా పదాశివపేట శ్రీరామ మందిరములో గ్రామంలోని కూలిప్రజలందరొక సమావేశము విఖ్యాత కాంగ్రెస్ కార్యకర్తయైన శ్రీయుత బచ్చు వేంకటేశ్వరగుప్త అడ్వొకేటుగారి అధ్యక్షతన జరిపి ఆహార ధాన్యములను గురించి కలగుచున్న కష్టములను చర్చించి యీక్రింది విధముగా తీర్మానములు గావించిరి. కొందరు ప్రముఖ కార్యకర్తలుగూడ యిందులో పాల్గొనియుండిరి.

1 పదాశివపేట సంగారెడ్డి తాలూకాలోనున్న గ్రామములన్నిటికంటె పెద్దది యిచట కూలివాలిచే బ్రతుకు ప్రజల సంఖ్యయే సుమారు 10 వేలకు మించి యున్నది. వారికి లభ్యమగు కూలి ఒక పూటకుగూడ సరిపోవుట లేదు చాలా మందికి పస్తులు చేయకలసి వచ్చుచున్నది. గావున వారిసహాయార్థమై ప్రభుత్వమువారు ప్రత్యేకమైనచర్య సత్వరముగా తీసుకునగలరని యీ సభవారు కోరుచున్నారు-

2 ముఖ్య ఆహార పస్తువులైన జొన్నలు, బియ్యమునకు దినదినము ధర పెరుగుచు రు 1కి శే 3 నుండి శే2 వరకు జొన్నలు మరియు శే 8న్నర నుండి శే 1న్నర వరకు సామాన్యమైన బియ్యము విక్రయించబడుచున్నవి. యీ ధరలవలన పేద ప్రజలకు భరించరాని కష్టము కలుగుచున్నది పువాన వంటలు సిద్ధమై వచ్చుచున్నను ధరలు దిగుటలేదు. కావున ప్రభుత్వమువారు పదాశివపేటలోని 10 వేల కూలి ప్రజలకు తిండిగింజలు అగ్గువధరకు విక్రయించుటకు యేర్పాటు చేయగలరనియు అతిశీఘ్రముగా పేదల స్థితిగతులు చక్కబరచుటకై తగు చర్యగైకొనగలరనియు యీ సభవారు ఏకగ్రీవముగా తీర్మానించుచున్నారు-

భారత సరిహద్దుపై చైనా దాడులను కార్యవర్గం ఖండించింది. భారత సరిహద్దురక్షణకు ప్రజలంతా సర్వశక్తుల్ని సమీకరించాలని. ఈ సమస్యపై కమ్యూనిస్టుపార్టీ వైఖరిదృష్ట్యా మిగిలిన పార్టీలన్నిటి దాన్ని వేరుచేయాలని ఆ తీర్మానంలో కోరబడింది

తిండిగింజల ధరల స్థిరీకరణకుగాను వ్యవసాయమంత్రిఅధ్యక్షుడుగా అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కార్యవర్గం కోరింది.

నల్లగొండ జిల్లాకు మరొక అభివృద్ధిబ్లాకు

నల్గొండ, అక్టో 7

రాష్ట్రప్రభుత్వం భువనగిరి తాలూకా ఆలేరుకు పి-ఎక్స్‌టెన్షన్ బ్లాకును మంజూరు చేసింది. అందులో 35 గ్రామాలున్నవి. 54,000 మంది ప్రజలున్నారు-

పి- ఎక్స్‌టెన్షన్ బ్లాకు సంవత్సరంపాటు పనిచేస్తుంది. 18వేల రూపాయలు వ్యవసాయ ప్రదర్శనలు మున్నగు వాటికి ఖర్చవుతాయి.

నల్లగొండజిల్లా 19 బ్లాకులుగా విభజించబడింది- అందులో11బ్లాకులు యిప్పటికే పనిచేస్తున్నవి.

పోచంపల్లిలో కుటీర పరిశ్రమల ఉత్పత్తి కేంద్రం

కలక్టర్ శ్రీ భాస్కర కుమార్ అక్టోబర్ 2వ పోచంపల్లి గ్రామంలో కుటీరపరిశ్రమల శిక్షణ- ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించారు: సంఘ సంక్షేమశాఖ కార్యక్రమం మేరకు 17 వేల ఖర్చుతో 30 మందికి తోలు పరిశ్రమ, వీవింగ్ లో శిక్షణ యివ్వడానికి గాను యీ శిక్షణ కేంద్రం తెరవబడింది.

పెట్రోల్ డబ్బా అంటుకొనిముగ్గురిమృతి

ముగ్గురికి గాయాలు

కర్నూలు, అక్టో 7

ఇక్కడికి 8 మైళ్ళ దూరంలో గల కంబం గ్రామంలో అక్టోబర్ 4వతేదీన ఓటిగా ఉన్న ఒకపెట్రోలు టిన్నుకు నిప్పంటుకొనగా ముగ్గురు చనిపోయారు- మరో ముగ్గురు తీవ్రంగా గాయపడినారు

చనిపోయిన వారిలో ఒకరు వెంటనే మరణించగా మిగిలిన వారిలో ఒకరు అక్టోబరు 5న, మరొకరు 6న అసువత్తిలో చనిపోయారు. గాయపడిన ముగ్గురి పరిస్థితి విషమంగాఉంది.

బిహార్ ఆర్. టి. సి. పనివారల సమ్మె

పాట్నా, అక్టో 7

పాట్నా గయా జిల్లాలోని బిహార్ రాష్ట్ర రోడ్ ట్రాన్సపోర్టు కార్పొరేషన్ పనివారలసమ్మె రాష్ట్ర కార్మికమంత్రి పండిత్ వినోదానంద్ జా జోక్యంవల్ల విరమించ బడినది- వీరు తొమ్మిదిరోజులపాటు సమ్మెజరిపారు.

సహకార సేద్యానికి వ్యతిరేకంగా జనసంఘ ఉద్యమం

త్వరలో ప్రారంభించాలని రాష్ట్రకార్యవర్గ సమావేశంలో తీర్మానం

రాజమండ్రి, అక్టో 7

ఆంధ్రప్రదేశ్ భారతీయ జనసంఘ కార్యవర్గం ఇక్కడ సమావేశమై సహకార సేద్యానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడానికి ఒక ఉద్యమాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది.

అక్టోబర్ 3,4 తేదీలలో సమావేశమయిన కార్యవర్గతీర్మానాల్ని గత రాత్రి విలేఖరులకు అందజేశారు జనసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అవసరాల రామారావు [ఎం.ఎల్-నిం] అధ్యక్షత వహించారు. మొత్తం 23 గురు సభ్యులలో 14 మంది హాజరైనారు.

అఖిలభారత జనసంఘం ఉత్తర్వుపై మూడు దశల కార్యక్రమాన్ని ఆమోదిస్తూ ఈ సమావేశం ఒక తీర్మానం చేసింది. ఈతీర్మానంప్రకారం ప్రశ్నావళితో ముందు సహకార సేద్యంపై ప్రజాభిప్రాయ స్వీకరణకు సర్వేజరుగుతుంది. వాటి ప్రమాదాలను గురించి వర్షాలలోప్రచారం జరుగుతుంది. సహకార సేద్యానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడానికిగాను బహిరంగసభల్ని జరుపుతారు.

ఆంధ్రప్రదేశ్‌లో 120 వేల జనాభాకు ఒక బ్యాంకు

బ్యాంకింగ్ పరిశ్రమను జాతీయం చేయాలని కోరుతూ ఉద్యోగుల ఫెడరేషన్ తీర్మానం

హైదరాబాద్, అక్టో 7

బ్యాంకింగ్ పరిశ్రమను తక్షణమే జాతీయం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ నేడు తీర్మానించింది.

ఫెడరేషన్ వార్షికదినాల సమావేశం నేడిక్కడ ముగిసింది. ఆర్థిక ప్రాతిపదికను పటిష్టం చేయడానికి దేశంలో జరుగుతున్న కృషితో సమానంగా బ్యాంకులు పనిచేయలేకపోతున్నాయని తీర్మానంలో ప్రస్తావించబడింది-

చిన్న బ్యాంకులన్నీ విలీనకరింపబడాలనీ అలాగే స్టేట్ బ్యాంకాఫ్ హైదరాబాద్, బ్యాంకాఫ్ బికనీర్లను స్టేట్ బ్యాంకాఫ్ ఇండియాతో కలిపివేయాలనీ కూడా తీర్మానించారు-

ఆంధ్రప్రదేశ్‌లో బ్యాంకులు వాణిజ్య రంగంలో మాత్రమే ఋణాలిస్తున్నాయి- ఈ సౌకర్యాన్ని వ్యవసాయం, మధ్య తరగతి, స్వల్ప పరిశ్రమల రంగాలకు కూడా విస్తరింపజేయాలని అభ్యర్థించబడింది.

ఆంధ్రప్రదేశ్ అంతటా 284 బ్యాంకులు (శాఖలు) మాత్రమే పనిచేస్తున్నాయి- అంటే 1.2 లక్షల జనాభాకు ఒక్క బ్యాంకు అన్నమాట- కాబట్టి బ్యాంకుల సంఖ్యను ఎక్కువ చేయాలని కూడా కోరబడింది-

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడుగా తిరిగి డా॥ రాజబహద్దర్ గౌడ్ (ఎం- పి-) ఎన్నికయ్యారు- ఇతరులు: కె- జె. దీక్షిత్, పాటర్సన్ (ఉపాధ్యక్షులు), డి. పి- మిశ్రా (ప్రధాన కార్యదర్శి) వై. సీతారామయ్య, జి- శ్రీ రంగారావు, (సంయుక్త కార్యదర్శులు), ఎ- ఎస్- మూర్తి (కోశాధికారి).

తెలంగాణలో మద్యనిషేధం

మద్యపాన నిషేధ ప్రచార జిల్లాసమితి విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, అక్టో 7

జిల్లా మద్యనిషేధ ప్రచార సమితి కన్వీనర్ శ్రీ ఎల్- శ్రీనివాసరావు ఇలా వ్రాస్తున్నారు:

"గ్రామ స్వరాజ్య నిర్మాణమునకు మద్యవిముక్తి ఎంతయావశ్యకమో పూజ్య బాపూజీ పలుమారులు వ్యక్తపరచిరి. స్వరాజ్యము సాధించిన తరువాత మద్యపాన నిషేధము అన్ని రాష్ట్రములందు అమలుజరుపబడినది. కానిఇంత వరకు మన తెలంగాణ ప్రాంతమున నిషేధింపబడక పోవడం చాలావిచారకరమయిన విషయం. తెలంగాణ అభివృద్ధి కార్యక్రమములు అమలుపరచుటకు కేవలం కల్లుపరిశ్రమయే చాలా ప్రధాన ఆదాయమనీ, అది నిషేధించిన అభివృద్ధి కార్యక్రమములు కుంటుపడునని మన ప్రభుత్వ అధినేతలుచెప్పుచున్న విషయము గమనార్హము. తెలంగాణాలో త్రాగుబోతుల సంఖ్య పెరిగిన కొలది ఆదాయంపెరిగి తద్వారా అభివృద్ధి కార్యక్రమములు కొనసాగించవచ్చునని వారిభావమా? ఈ అభిప్రాయము తెలంగాణా ప్రజలమయిన మనకు ఒక ఛాలంజివంటిది- ఈ దురభిప్రాయమును సాత్వికంగా నిరోధించడం మన కర్తవ్యమైఉన్నది. జిల్లావ్యాప్తంగా పూజ్యబాపూజీ 91వ జయంతి సందర్భంగా మద్యవిముక్తి కార్యక్రమమును జరుపుతున్నాము. అన్ని గ్రామ పంచాయతీలు గ్రామాలలో మద్యపాన విముక్తికొరకు ఊరేగింపులు, సభలు జరిపి కల్లు, సారాల త్రాగుడును మాన్పించుటకు కృషి సలుప వలయును. పంచాయతీ కమిటీలు తీర్మానములు చేసి ప్రభుత్వమునకు సమితి ద్వారా పంపవలయును

అక్టోబరు 2 నుండి 9 వరకూ ప్రతి ఉదయంప్రచారంమనవట్టణమునవివిధ వీధులలో జరుపుటకు మద్యవిముక్తి సంఘం నిర్ణయించింది.

9-10-59 న సాయంకాలము 6 గంటలకు బహిరంగసభ జరుగుతుంది ఆంధ్ర సర్వోదయ నాయకులు సాధు సుబ్రహ్మణ్యంగారు ఉపన్యసింతురు. శ్రీ ఉమ్మెత్తల కేశవరావు ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ ఉపసమితి సంచాలకులు అధ్యక్షత వహింతురు-

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీ రాజకీయ పాఠశాల

గుంటూరు, అక్టో 7

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీ రాజకీయ పాఠశాలకు నిన్న రేపల్లెలో ప్రారంభోత్సవం జరిగింది. వ్యవసాయ కూలీ సంఘ కార్యదర్శి శ్రీ టి- గుడ్డయ్య ప్రారంభోత్సవం చేశారు- సుమారు 25 గురు సభ్యులు పాఠశాలకు హాజరైనారు- అక్టోబర్ 13 వరకూ యీ పాఠశాల కొనసాగుతుంది-

నెహ్రూను బలపరిచి సరిహద్దుల్ని రక్షించుకోవాలి

భారత ప్రజలకు శ్రీ జయప్రకాశ్ నారాయణ విజ్ఞప్తి

బొంబాయి, అక్టో 7

సర్వోదయ వాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ గతరాత్రి శివాజీ పార్కులో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూను బలపరిచి చైనా దురాక్రమణనుండి భారత సరిహద్దుల్ని రక్షించుకోవాలని భారత ప్రజలకు విజ్ఞప్తి చేశారు-

చైనాదురాక్రమణను ఖండించడానికి ప్రజాసోషలిస్టు పార్టీ, రిపబ్లికన్ పార్టీలు సంయుక్తంగా యీ సమావేశాన్ని ఏర్పాటు చేశాయి.

"మన సరిహద్దులో ఒక అంగుళాన్నికూడ వదలుకోము- మన సంతాంతి కాముకులము. ఎవరి సరిహద్దుల్ని మనం అతిక్రమించం, మన సరిహద్దుల్ని మరొకరు కబళించజూస్తుంటేసహించి ఊరుకోనేదిలేదు."

ఆదిలాబాద్ జిల్లాకు మరొక అభివృద్ధిబ్లాకు

ఆదిలాబాద్, అక్టోబర్ 7

ఆదిలాబాద్ జిల్లాకలక్టర్ శ్రీ వి- శ్రీనివాసాచారి అక్టోబర్‌లో బోత్ తాలూకాకు ప్రభుత్వం ఒక వి-ఎక్స్‌టెన్షన్ బ్లాకును మంజూరి చేస్తుందని చెప్పారు-

ఆ బ్లాకులో బోత్ తాలూకాలోని బోత్, ఇచ్చోడ, హట్నూరు, మరద్‌గొండ పర్కిల్స్ ఉంటాయి. సుమారు 156 గ్రామాలు, 50.483 జనాభా ఉంటుంది.

శ్రీనివాసాచారిగారు అక్టోబర్ 5 న కలక్టరేట్‌లో మొత్తం పిల్లలందరిని ఉద్దేశించి ప్రసంగిస్తూ అన్ని విభాగాలూ సమర్థవంతంగా పనిచేయవలసిన అవశ్యకతను పేర్కొన్నారు- అన్ని శేషుల్ని పక్రమంగా పరిష్కరించాలన్నారు-

లక్ష ఎకరాల పరిపంటకు నష్టం

బిహార్ రాష్ట్రంలో వేల ఇండ్లు కూలిపోవుట

బాలాసోర్, అక్టో 7

ఈ మధ్య పచ్చిన తుఫానువల్ల ఒరిస్సా రాష్ట్రంలోని బాలాసోర్ జిల్లాలో లక్ష ఎకరాల పరిపంట నష్టమైనది: ఈ తుఫానువల్ల బిహార్ రాష్ట్రంలోని పాట్నా, గయ, రాంచి, ధన్‌బాద్, దర్భాంగా, ముజఫరాబాద్, పూర్ణియా, భాగల్‌పూర్, సహర్సా, పూంఖీర్, సంతాల్ పరగణా జిల్లాలలో అధికనష్టం కలిగినది. వేలఇండ్లు కూలిపోయాయి.

చిట్టివలస జ్యూట్ మిల్స్ మూసివేత

హైదరాబాద్, అక్టో 7

ఇక్కడికి చేరిన అధికార సమాచారం ప్రకారం "బదిలీ" కార్మికులు ప్రారంభించిన సమ్మె అక్రమమని పేర్కొంటూ చిట్టివలస జ్యూట్ మిల్స్‌ను మేనేజిమెంటువారు మూసివేశారు.

శాశ్వత కార్మికులతోపాటు 600 మంది బదిలీ కార్మికులు తమను శాశ్వతం చేయాలనీ, జీతాల్ని పెంచాలనీ కోరుతూ అక్టోబర్ 1 నుండి సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు విదితమే ఇంతవరకూ సమ్మె ప్రశాంతముగానే ఉన్నది.

శ్రీమతి సరస్వతి నిరాహార దీక్ష

వాల్తేరు, అక్టో 7

రెండోసారి అక్టోబర్ 1 నుండి నిరాహార దీక్షను పూనిన వాల్తేరు రైల్వేస్టేషన్ గుమస్తా శ్రీమతి ఎన్- సరస్వతిని అక్టోబర్ 5 వ తేదీ ఆరోగ్యం క్షీణించగా కె.జి- ఆసుపత్రిలో చేర్చారు ఆమెకు ఇంజక్షన్ రూపములో బలవంతంగా గ్లూకోజు యింజక్షన్ యిచ్చారు.

తాను గత ఏడేండ్లుగా రైల్వేలో పనిచేస్తున్నందున తనను శాశ్వతపరచలేదని తాను కోరుతూ ఆమెయీదీక్షను ప్రారంభించారు-

హోంమంత్రి శ్రీ మందుల సర్సింగరావు

అక్టోబర్ 9వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఆజంజాపెవిలియన్‌లో మహ్మద్ యామిన్ చిత్రాల ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తారు-

ఇక్కడే

ఆర్. పి. వర్మ

స్టేషన్ రోడ్, నాంపల్లి వద్ద

వులెన్, సిల్క్ నూలు

సైజుకట్ పీసులు

6¼% తగ్గింపుకు లభించును.

ఆధునాతన డిజైనులలో గొప్ప స్టాకు గలదు.
పండుగ కొనుగోలుకు పనంజైన అవకాశము.

6¼% తగ్గింపు అమ్మకము.

(A. A.)

మా పోషకులందరికి

తమ సౌకర్యముకొరకు

1-10-1959 నుండి

మా స్పేర్‌పార్ట్స్ షాప్

62/1, మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్‌నందు (ఫోన్: 6688)

ప్రారంభించనైనది

షెవర్‌లెట్ & వాక్స్‌హాల్, జి. ఎమ్ పార్ట్స్.

స్పెషలిస్టులు:-

రుస్తుమ్‌జీ & సన్స్

(పూర్వపు హార్‌మస్‌జీ అండ్ కంపెనీ భాగస్తుడు)

4వ సంయుక్త వారము

లలిత్ కళామందిర్ వారి

*** జాల్ సాజ్ ***

లిబర్టి & మినర్వా

హైదరాబాదు. సికింద్రాబాదు.

నేడు 2 ఆటలు: 6-15, 9-30 గం॥

ప్రభాత్ టాకీస్ — నిజామాబాద్.

(Nima) అమర్ పిక్చర్స్ రిలీజ్.

నేడు మాత్రమే

రాజ్యం పిక్చర్స్

కృష్ణలీలలు

తా: రంగారావు, రేలంగి, గుమ్మడి, లక్ష్మీరాజ్యం-

రాజేశ్వర్ - సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30 గంటలకు.

నవయుగ రిలీజ్.

రేడియో కార్యక్రమములు

హైదరాబాద్ - ఎ

శుక్రవారం, అక్టోబర్ 9

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్(ఎ.రి) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని: నవరాత్రి కీర్తనలు. 7-00 తె-వా. 7-15 టి-వి- విశ్వనాథం, 7-40 గాంధీచర్చ. 8-00 అం-వా. 8-15 హిం-వా. 8-30 శైలజా మహాబలేశ్వర్ కర్. 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము [విజయవాడ నుండి రిలే], 1-00 స్త్రీలకార్యక్రమము[హిందీ], 1-30 కర్నూర్ మంజరి నాటిక [విజయవాడ నుండి రిలే], 1-50 తె-వా 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నాటిక [ఉర్దూ], 6-45 శైలజామహాబలేశ్వర్ కర్, 7-00 తె-వా. 7-15 గాంధీచర్చ [ఉర్దూ], 7-30 కర్ణాటక సంగీత కచేరీ [మద్రాసునుండి రిలే], 9-00అం-వా, 9-15 ఉ-వా,9-30 కామన్న మేష్టారు రచన: దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి, 9-45 గజాననరావు జోషి [ఎ-రి], 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ [7140 కిలోసైకిళ్లు]

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసైకిళ్లు]

మ॥ 12-30 హైదరాబాద్ ఎవలె 1-00 ఎస్- పంకజం, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 టి వి- విశ్వనాథం, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ [4988 కిలోసైకిళ్లు]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30, హైదరాబాదు ఎ వలె 9-00 అం-వా, 9-15సదాశివబ్రహ్మేంద్ర కీర్తనలు(ఎ-రి), 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1మీటర్లు [840 కిలోసైకిళ్లు]

ఉ॥ 6-30 శుభోదయం 6-40 భక్తిరంజని [హైదరాబాద్ నుండిరిలే] 7-00 తె-వా, 7-15 టి-వి- విశ్వనాథం (హైదరాబాద్ నుండి రిలే), 7-40 గాంధీచర్చ [హైదరాబాద్ నుండి రిలే], 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 లలిత సంగీతము (రి), 1-30 కర్నూర్ మంజరి సీరియల్ నాటిక [మూడవ భాగము] కీ॥ శే॥ చిలకమర్తి లక్ష్మీనరసింహం గారి నవలకు రేడియో అనుసరణ: "అమరేంద్ర", 1-50 తె-వా,2-00 ప్రసార సమాప్తి-

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 నామగిరిపేట కృష్ణన్: నాదస్వరం (మద్రాసు నుండి రిలే), 9-00 అం వా, 9-15 రాగరసము- పూర్ణచంద్రిక, 9-30 కామన్న మేష్టారు దసరా రూపకం [హైదరాబాద్ నుండి రిలే], 9-45 సంగీత కచేరీ, 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి-

వచ్చే సంవత్సరానికి తిండిగింజల విధానం

నవంబర్ రెండో వారాంతానికి కేంద్రం ప్రకటించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టో 7

గత రెండేండ్లలో దక్షిణ ఆహార మండలంలోని బియ్యంధర పెరుగుదల విషయమై వివిధ లోపాలను సరిచేయడానికిగాను వచ్చే సంవత్సరానికి విధానాన్ని నవంబర్ రెండో వారాంతానికి భారత ప్రభుత్వం నిర్ణయించాలని గుంటూరు జిల్లా సంఘ మాజీ కార్యదర్శి శ్రీ కె- రోశయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

రాష్ట్ర ప్రతినిధులు, యితరులతో చర్చించిన తరువాత కేంద్రం సంవత్సరం మధ్యలో మారని నిర్ణయానికి రావాలి.

విజయవాడ కాఫీ అండ్ రిసైల్ కిరాణా మర్చంట్స్ అసోసియేషన్

విజయవాడ, అక్టోబరు 7

విజయవాడ కాఫీ అండ్ రిసైల్ కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ స్థాపించే నిమిత్తం, విజయవాడలోని కాఫీ, కిరాణా వర్తకుల సమావేశము ఈ మధ్య గాంధీ నగర్ లోని శ్రీ ఎస్-కె పి-వి-వి- హిందూ హైస్కూలులో శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతన జరిగినది. స్థానిక వర్తక ప్రముఖులు శ్రీయుతులు మాజేటి రామమోహనరావు, చింతా పర్వతరావు, అనుమోలు శెట్టి శ్రీరాములు ప్రభృతులు హాజరైనారు. సమావేశం కాకాల్కాలికాధ్యక్షులు శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావుగారు ఎన్నికలు జరుపగా అసోసియేషన్‌కు ఈ క్రింది కార్యకర్తలు ఎన్నికైనారు:

శ్రీ సోమిశెట్టి నరసింహారావు (అధ్యక్షులు) ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు బొమ్మిశెట్టి రామలింగస్వామి, బొడ్డు వెంకటేశ్వరరావు, తేర్ల చెంచునారాయణ [కార్యదర్శి] శ్రీ కొరిశెట్టి వెంకటేశ్వర్లు [సహాయ కార్యదర్శి] కోశాధికారిగా శ్రీ పొట్టి వెంకటేశ్వరరావు ఎన్నికైనారు. [మా.వి]

గోదావరి వరదలు రాకుండుటకు శాశ్వత ఏర్పాటులు గావించాలి

గుంటూరుజిల్లా కాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ రావిపాటి విజ్ఞప్తి

తెనాలి, అక్టోబర్ 7

గుంటూరు జిల్లా కాంగ్రెసుసంఘ కార్యదర్శి (శ్రీ) రావిపాటి ఆంజనేయులుగారు నేడొక ప్రకటన గావించుచూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు గోదావరి వరదలు రాకుండుటకు శాశ్వత ఏర్పాటులు గావించవలసినదిగా విజ్ఞప్తిగావించారు.

"గోదావరి తల్లి విజృంభించి ఆరు సంవత్సరములైనవో లేవో తిరిగి ప్రకృతి మాత చిన్నచూపు చూచినదికి గోదావరి వెల్లువపలై విజృంభించి గ్రామాలపై బడి పైరుపంటను నాశనం చేయటం, నిరుపేదలను నిరాశ్రయులగావించటం జరిగినది. గతంలో నష్టాన్ని పూడ్చుకొనకముందే గోదావరి విజృంభించిమరింతగానష్టపరచినది. "మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు" అయింది వరదలో చిక్కుకొన్నవారిస్థితి. విమానాల ద్వారా ఆహార పదార్థాలను సరఫరాగావించవలసిన అవసరమొచ్చిందంటే ఎంతటి తీవ్రపరిస్థితి కలిగినదో ద్యోతకము కాగలదు. వరదవచ్చినదని తెలిసిన వెంటనే మనముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, విద్యామంత్రి పట్టాభి రామారావుగారలు ఆ ప్రాంతమంతటినీ పర్యవేక్షించి వరదలో చిక్కుకొన్న వారలకు తగిన సదుపాయాలు కల్పించటం, వరదలువ్యాప్తి కాకుండా నిరోధించటానికనువగు చర్యలుగైకొనేటట్లు చేయటం జరిగినది. ఏదిఏమైనా ప్రభుత్వమువారు వరదలువచ్చుటకు గల కారణాలను పరిశీలించటము ముఖ్యం రిజర్వాయర్లను, రెగ్యులేటర్లను, ప్రాజెక్టులను నిర్మించుటద్వారా వరదలను నిరోధించవలసియుంది. ముఖ్యముగా రామపాదసాగర్ నిర్మాణము జరిగినానాడు కొంతలో కొంత మేలు జరుగగలదేమో యోచించ ప్రార్థించుచున్నాను. శబరి, పెనుగంగ మున్నగు ఉపనదులకు చిన్న చిన్న ప్రాజెక్టులను కట్టించినదిని మళ్లించి ఆయా ప్రాంతాలకు పారించి సస్యశ్యామలము గావించుటకు పరిస్థితులు అనుకూలించగలవేమో పరిశీలించటం ముఖ్యం- అంతేగాక గోదావరినదీ జలాన్ని కృష్ణానదీ జలాన్ని మధ్యకాలువను ప్రత్యేక ద్వారా సంయుక్తపరచి, దక్షిణప్రాంతాలకు మళ్లించిన వరదల విపరీతత తగ్గటమేగాక శాశ్వతంగా నివారణ జరుగగలదు. కాగా ప్రదేశ ప్రభుత్వము వారు ప్రముఖ యింజనీర్లను రావించి అందులకవసరమగు పరిశీలనలుగావించి వరదలు రాకుండుటకు పలయుపర్పాటులుగావించి, గోదావరీ తీర ప్రాంతవాసులకున్న భయభ్రాంతులను తొలగించ ప్రార్థించుచున్నాను.

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ కర్పంటీ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్ ఫోన్ నం. 4412.

హైదరాబాద్, అక్టో 7

వల్లా ఒక్కటి	130 శేర్లు
దొడ్డు బియ్యం	62-0-0 64-0-0
వెంకట్లు కొ॥	64-0-0 67-0-0
సాంబర్లు పా॥	78-0-0 77-0-0
కొత్తసాంబార్లు	70-0-0 74-0-0
నూకలు	88-0-0 50-0-0
వరంగల్ పాం॥పా॥	75-0-0 79-0-0
కందులు పెద్దవికొ॥	59-0-0 64-0-0
కందులు చిన్నవికొ॥	50-0-0 54-0-0
మినుములు	50-0-0 58-0-0
సెనగలు	44-0-0 45-0-0
బెల్లం	75-0-0 80-0-0
పెసళ్ళు కొ॥	58-0-0 64-0-0
తెల్లజొన్నలు	58-0-0 54-0-0
పచ్చజొన్నలు	41-0-0 42-0-0
మిరపకాయలు	280-0-0 80 -0-0
పసుపు	115-0-0 120-0-0
ఉల్లిగడ్డ కొ॥	25-0-0 32-0-0
చింతపండు కొ॥	140-0-0 17 -0-0
నల్ల వులవలు	82-0-0 88-0-0
తెల్ల నువ్వులు	95-0-0105-0-0
బోధన్ చక్కెర	[సంచి18॥]
పెద్ద కందిపప్పు	85-0-0 90-0-0
చిన్న కందిపప్పు	75-0-0 80-0-0
సెనగపప్పు	56-0-0 57-0-0
పెసరపప్పు	71-0-0 74-0-0
మినుపపప్పు	72-0-0 74-0-0
ఆముదాలు	65-0-0 66-0-0
లంకపిండి	59-0-0 61-0-0
ఇలాతికాయ చి॥	
యెర్ర నువ్వులు	38-0-0 41-0-0
యెర్రబొబ్బర్లు	

12 శేర్ల మణుగు

అల్లం	12-0-0 13-0-0
యెల్లిగడ్డ	9-0-0 11-0-0
పల్కునూనె	18-12-0 18-13-0
ఆలుగడ్డలు	4-0-0 4-4-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులుపంపవచ్చును. తెప్పించుతోవచ్చు.

వెండి బంగారం ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం 4890

హైదరాబాదు, అక్టోబర్ 7

బంగారం	122-12-0
అశోక్ చివులు	123-0-0
సవరను	80-0-0
వెండి 100 తు	208-0-0
డిల్లర్ తు 1॥	2-1-0

యు.పి.లో వేజ్ కమిటీ సిఫారసుల అమలు

కాన్పూర్, అక్టోబర్ 7

ఉత్తర ప్రదేశ్‌లోని 18 వార పత్రికలు వేజ్ కమిటీ సిఫారసుల పూర్తిగా అమలు పరచాయి. ఒక పత్రికమాత్రం ఈనిర్ణయాలలో కొంత భాగమే అమలు పరచినది.

రేపు 3-30 నుండి గొప్ప పిలుపులు.

గురుదత్ ఫిలిమ్స్ సమర్పించు

కాగజ్ - కె - ఫూల్

(సినిమా స్కోపులో తయారుచేయబడిన ప్రథమ భారతీయ చలనచిత్రం)

తా: వహీదా రెహమాన్, గురుదత్, బేబినాజ్, జానీవాకర్.

దర్శకత్వం: గురుదత్. సంగీతం: ఎస్. డి. బర్మన్,

అశోక్ & మనోహర్

హైదరాబాద్. సికింద్రాబాద్

రెండు సినిమాలలోను సినిమాస్కోప్ లెన్సు మరియు పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేయబడినవి-

గమనిక :- రెండు థియేటరులలోను మొదటివారము ప్రతిరోజు 3 ఆటలు 3-30, 6 30 9-30 గం॥

(Trupix) జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

అందమైన 6 వ వారము.

చందమామ ఫిలిమ్స్ వారి

సిపాయి కూతురు

తా:- జమున, సూర్యకాంతం, నాగయ్య, గుమ్మడి, రాజశాల, బాలకృష్ణ, సత్యనారాయణ, రమణారెడ్డి.

సెలక్టు టాకీస్ బొల్లారం.

తదుపరిమార్పు: రీగల్ - హైద్రాబాద్.

(పూర్లా విడుదల)

నేడు ఆఖరి రోజు

సిప్పీ ఫిలిమ్స్ వారి

*** భాయిబహెన్ ***

తారలు: జానీవాకర్- డెయిసీ ఇరాని- బేబీనాజ్- నిశి- రెహమాన్- అన్వర్ హుసేన్- షమ్మి- నిలోఫర్-

అశోక్ - హైదరాబాద్.

ఆటలు :- 6-30, 9-30 గం॥

(Trupix) విజయ రిలీజ్.

దర్జాఅయిన వస్త్రధారణకు తహతహలాడుతూ



ఎక్కువ ఖర్చు పెట్టలేని వారైతే

మీకు తగినది రేయాన్!

ఆకర్షణ, మృదుత్వము, చాల కాలము మన్నిక, తక్కువ వెల, ఉతుకుట మరియు యిస్త్రీ చేయుటలో సులభత. మొదలగు అద్భుతమైన విశేషాంశములు రేయాన్ బట్టలో కలవు!

సహజముగా లభించే పదార్థములనుండి రసాయనిక పదార్థముల సహాయముతో తయారుచేయబడిన రేయాన్ ఫైబరు మరియు నూలు వాటంతట అవే బాగుంటాయి లేక యితర ఫైబర్లతో చక్కగా కలుస్తాయి. వాటితో నాజూకైన చీరలు, సొగసైన సూటు మరియు చొక్కా గుడ్డలు, పిల్లలకు అందమైన దుస్తులకు గుడ్డలు, తినుబండారములు మొదలగు వాటికి ఆరోగ్యరక్షకమైన రేపర్లు తయారుచేయబడుతున్నాయి. రేయాన్ ధర ఎంతో తక్కువ అయినా అది ఎంతో కాలము మన్నుతుంది. రేయాన్‌తో విలాస వస్తువును పొందిన ఆనందపు అనుభవమును ప్రతి రోజు పొందగలరు!

రేయాన్ మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్, ఎవర్ట్ హౌస్, బ్రూస్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి

అద్భుతమైన రేయాన్ వాడడము త్వరలోనే అలవాటు చేసుకోండి!

హైద్రాబాద్ రాక

మీ బాధలనివారణకొఱకు

కవిరాజ్ పండిత్ దుర్గాదత్త శర్మ

వైద్య వాచస్పతి

ని

సంప్రదించండి.

గుండెబలము, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, లోదకాళ్లు, లుకోరియా, ఉబ్బసము, హిస్టీరియా, అతి మూత్రవ్యాధి మొదలగుదీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైద్రాబాదు నందు

ప్రతి నెల 9 వ తేదీ

(సా॥ 3 0 నుండి 7-30 గం॥)

షాజ్‌మహాల్ హోటల్

కింగ్‌కోఠిరోడ్.

(ఫోన్: 5591)

పై సమయముల గమనించి వారి సలహా పొందండి.

నిర్ణీతకాలము తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

Navaratna Kalpa Pharmacy
Jullundur City (India)

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, అక్టోబరు 7

ప్రారంభం	32-	12
ముగింపు	32-	13

రేడియో ఘోరం శిక్షణ

హైదరాబాద్, అక్టో 7

నెల్లూరు జిల్లా వెంకటాచలం, తోటపల్లిగూడెం, గూడూరు, వాయుకుంపేట వెంకటగిరి ప్రాంతములలో రేడియో వ్యవసాయ ఘోరం ప్రవేశపెట్టబడింది శిక్షణ యిస్తున్నారు. ఆ తేరు గాత వారు రేడియో ఉపయోగాన్ని గురించి ప్రచారం చేస్తున్నారు-

నేడేచూడండి! నేడేచూడండి!!

బక్షీజంగ్ బహదూర్ వారి

టిప్పుసుల్తాన్

తా॥ వైజయంతి, అనితాగుహ, సురేష్ కృష్ణకుమారి, రూప్‌మాల, కొత్తనటి జీర్‌ఖాన్.

ప్యారెస్ హైదరాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

మనోహర్ సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6 30, 9 30

లక్ష్మి వరంగల్

త్వరలో: లిబర్టీ- నాందేడ్.

— హంసా పిక్చర్స్ రిలీజ్ —

(Trupix)

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

ప్రకటన

ఆయుర్వేదిక్ డిస్పెన్సరి త్రింద పదవులకొరకు దరఖాస్తులను అందచేయు ఆఖరు తేది ఇదివరలో ప్రకటింపబడినట్లు 10-10-1959 తేదీ గాక 15-10-1959 తేదీవరకు పొడిగింపబడినది.

(సం) సి. ఎస్. శాస్త్రి,
ఐ. ఎ యస్.
కమిషనర్.

కస్టమ్స్ & సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టర్

కార్యాలయం, పాండిచేరి.

అక్షేపణలేని మరియు జప్తు చేయబడిన వస్తువులను కస్టమ్స్, వేలం, పాండిచేరి నందు 8-10-1959 ఉదయం 10-0 గం॥ బహిరంగ వేలమున అమ్మబడును. అమ్మకము పూర్తగువరకు వేలం తేదీ తరువాత రోజులలో వేలం జరుగుచుండును. వేలానకు గల వస్తువులు, ఎలక్ట్రిక్ మోటర్ స్టార్టర్లు ఇండక్షన్ మోటార్లు, ఎండ్ లెస్-ఫ్లాట్ బెల్ట్స్, క్యాఫర్, చామలు, బాల్ బేరింగులు, టిట్లు పేకలు, ఆటోమేటిక్ కెమికల్స్, కుట్టుమిషను ఇన్సులేటింగ్ టేపులు, రివోల్ట్ బలుబులు, పేపర్ క్లిప్పులు, రేడియో, సిల్క్ పీస్ గుడ్స్, ఫీవింగ్- గమ్, రెఫ్రిజిరేటర్, యూనిట్స్ పూర్తి వివరములకు కస్టమ్స్‌హౌస్, పాండిచేరి వారితో 12-10-1959 లోపు సంప్రదించవచ్చును

DA-478 (11)

8 వ సంయుక్త వారం!

పద్మినీ పిక్చర్స్ వారి

వీర పాండ్య కట్టబ్రహ్మన

[గేవాకలర్ తెలుగు చిత్రం]

తా॥ శివాజీగణేశన్, పద్మిని, ఎస్. వరలక్ష్మి, పద్మిని, రాగిణి. దర్శకుడు, నిర్మాత: బి. ఆర్. పంతులు

కమల్- హైద్రాబాద్

అజంతా - సికింద్రాబాద్

రామా - వరంగల్

ఆటల సమయాలు: 6-30, 9-30

-శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్-

(Trupix)

ప్రపంచములో సూతనముగా కనిపెట్టబడినది

సైకిలిస్టులకు వరప్రసాదము

ఎన్ ఆర్. భింగార్కర్ వారి ఈగల్ బ్రాండ్

"పంక్చర్ ప్రివెంటివ్ పౌడర్ & లోషన్"

భారతప్రభుత్వము తరపున పొందబడిన ఆలిండియా పేటెంట్:

పేటెంట్ నెం. 59116.

* ఏ వాహనము యొక్క రబ్బర్ ట్యూబ్ (కారు, పెట్రోల్ టాక్టర్ మొదలగునవి) మేకువల్ల లేక ఏ యితర వస్తువుల్ల పంక్చర్ అయ్యేయెడల యీ లోషన్ & పౌడరుచే సులభముగా రిపేరు చేయవచ్చును.

* పౌడరుతో లోషన్ ట్యూబులో నింపబడి- దానిలో వుండే గాలి పంక్చర్ ప్రివెంటివ్ లోషన్‌తో కొన్ని మాసముల వరకు వుండును. ట్యూబుకు ఎట్టి హానికలుగదు.

దీనిని ఏవిధముగా వుపయోగించవలసినది వివరములు ప్యాకింగ్‌తో గల కరపత్రములో గలవు.

పాతపడిన ట్యూబులను కొత్తవిగా మార్చుటకు యిది గ్యారంటీగా పనిచేయును.

సోల్ ఏజంట్:

మోడరన్ డిస్ట్రిబ్యూటర్స్

1194 భవానిపేట్- పూనా-2

ప్రతి జిల్లాలోను ఏజంట్లు కావలెను.

ఇంగ్లీషులో దరఖాస్తు పంపండి.

జనగామలో విజ్ఞాన మందిరం స్థాపన

వరంగల్ కలక్టర్ తెలిపిన

[స్వ-వి-]

వరంగల్లు, అక్టో 7

వలురంగములలో గ్రామీణ ప్రజలనుమరింత చైతన్యవంతులచేయుటకు గాను వరంగల్లు జిల్లా జనగామలో "విజ్ఞాన మందిరమును" స్థాపించుటకు ఈ సంవత్సరం అనగా 1959 60 కు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించిందని, వరంగల్లు జిల్లా కలెక్టర్ శ్రీ మోహసిన్ బిన్ మల్బీరుగారు తెలియజేశారు.

ఈ మందిర స్థాపన వ్యవసాయ, వైద్య-ఆరోగ్య, పారిశుద్ధ్యం మొదలైన రంగాలలో అనుదినం గ్రామీణులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు వాటి పరిష్కారానికి చాలా దోహదకారి కాగలదన్నారు. భారతీయ సాంస్కృతిక ప్రయోజనాలను గ్రామీణులకు చెల్లడించి దానికి సన్నిహితం చేయటంకూడా ఈ మందిరం యొక్కముఖ్యోద్దేశమని సెలవిచ్చారు శ్రీ మల్బీరుగారు.

నీరు, ఆహారం, కూపరిశోధన మొదలగు వాటిని శోధించే లేబొరేటరీ కూడా ఈ మందిరంలో కలదు. శాస్త్రీయ విజ్ఞానముకు బోధించే గ్రంథాలయం కూడా ఒకటి ఏర్పాటు చేయబడుతుంది, రేడియో, టెలిఫోన్, టెలిగ్రాం, స్టీం ఇంజనుల మరియు తదితర పరికరాలను తుణ్ణంగా గ్రామప్రజలకు తెలియజేసే కేంద్రం కూడా ఒకటుండగలదన్నారు.

భౌతిక, ఖనిజ సంపదలను తెలిపే నమూనా పరికరాల ప్రదర్శనశాల మరియు స్త్రీలకు కుట్టుట, దంచుట, జానపద సంగీతం, నాటక-నృత్యం మొదలైనవి ఉండే స్త్రీజనాభ్యుదయ కేంద్రం కూడా ఒకటి ఉంటుందన్నారు శ్రీ మోహసిన్ బిన్ మల్బీరుగారు.

... .

గ్రామసేవా శిక్షణ శిబిరం

గత వారం వరంగల్లు జిల్లా ప్రజాశిక్షాధికారి శ్రీ అదిల్ బేగ్ గారు వర్ధన్నపేట బ్లాక్ వారిచే ఏర్పాటు చేయబడిన గ్రామసేవక శిక్షణ శిబిరానికి లేబర్తి గ్రామంలో ప్రారంభోత్సవం చేసినారు. ఈ ప్రారంభోత్సవ సమావేశానికి శ్రీ డి- మాధవరావుగారు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అధ్యక్షత వహించారు- మొత్తం 50 మంది సేవకులు శిక్షణలో పాల్గొన్నారు- జిల్లా వ్యవసాయశాఖ ఉద్యోగులు శ్రీయుతులు గులాం అహ్మద్ మరియు రాజరత్నంగార్లు వ్యవసాయముమీద ప్రసంగించారు.

... ...

అజంజాహి మిల్లు కార్మిక సంఘ అధ్యక్షత

అజంజాహి మిల్లు కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ యస్. రామనాథం గారు కొన్ని అనివార్య కారణముల వలన కార్మిక సంఘ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది- ఒకవేళ రాజీనామా అంగీకరించే పక్షంలో తిరిగి ఎన్నికలు జరుగగలవట-

వరంగల్‌కు పదవ తేదీన నెహ్రూరాక

భారత ప్రధాన మంత్రి శ్రీ పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు కేంద్ర ఇంజనీరింగ్ కళాశాల భవనాల శంకుస్థాపనకుగాను అక్టోబర్ 10వతేదీ శనివారంరోజు ఉదయం 11 న్నర గంటలకు మామునూరు విమాన ఆశ్రయమునకు రాగలరు. అక్కడినుండివారు ఓపెన్ కారులో మొక్రంజాహీరోడ్డు మీదుగా హన్మకొండ రహదారి బంగ్లాకువెళ్ళి తిరిగి అచ్చటినుండి భాజీపేటకువెళ్ళి ఇంజనీరింగ్ కళాశాల భవనాలకు శంకుస్థాపన చేయగలరు- తదనంతరం తిరిగి రహదారి బంగ్లాకు చేరుకొనగలరు- సాయంత్రం 3న్నరకు తిరిగి మామునూరువెళ్ళి విమానంమీద హైదరాబాద్ వెళ్ళగలరు.

ప్రధానమంత్రి రాకను పురస్కరించుకొని స్థానిక పి- యస్- పి- నాయకులగు శ్రీ పి- ఉమారెడ్డిగారు పట్టణంలో విపరీతంగా పెరిగిపోయిన ఆహారధాన్యాల ధరలపై ఒక మెమొరాండమును సమర్పించనున్నారని తెలుస్తున్నది. వారు శ్రీ నెహ్రూగారిని కలుసుకొనుటకు జిల్లా కలెక్టరుగారికి దరఖాస్తు పెట్టుకొన్నారట కూడా- ఈ సందర్భంలో ఒక ప్రదర్శన కూడా తీయదలచినట్లు తెలువబడుతూంది- రక్షణ మొదలగు ఏర్పాట్లు చాలా బాగా జరుగుతున్నవి-

వేరుసెనగకాయ దోపిడి

గాంధిజయంతిరోజు రాత్రి సుమారు నూరుమంది వరంగల్ జిల్లా జనగామ తాలూకా పెదవంగర గ్రామానికి చెందిన చంద్రకాంతం అనేరైతు వేరుసెనగ చేనుమీదపడి ఆరుపుట్ల వేరుసెనగకాయ [ధర ఆరు వందలు] దోచుకున్నారని నేడు ఇక్కడికివచ్చిన వార్తల వల్ల తెలుస్తున్నది. దీనికి కారణం అదేరోజు పట్టపగలు శ్రీ కె. ఇంద్రసేనా రెడ్డిగారు తమకు తరతరాలు భూమిఇవ్వలేదని వారికుంటను తెగగొట్టించారట ఆ కుంట క్రింద యున్న దరిదాపు 17 ఎకరాలనరికేసి ఎంకి పోతున్నట్లు కూడా తెల్పబడుతూన్నది.

ఈ రెండు సంఘటనలవలన ప్రజలు చాలా భీతిచెందుతున్నారనితాలూకా కాంగ్రెసు వారి ద్వారా తెలుస్తున్నది-

బాదేపల్లి కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి

బాదేపల్లి, అక్టోబర్ 7

"పై సంఘము యొక్క రెండవ వార్షిక మహాసభ శ్రీ కృష్ణాటాకీస్ ఆడ్డర్లలో శ్రీ బి. రంగారావుగారి [సంఘ అధ్యక్షులు] అధ్యక్షతన దిగ్విజయముగా జరుపబడెను. సభయందు సహకార డిప్యూటీ రిజిస్ట్రారుగారు మహబూబునగరము జిల్లా సుమారు 400 సభ్యులుమరియు తదితర సహకార సంఘ ప్రతినిధులు పాల్గొనిరి.

1956-57. 1957-58 రెండు సంవత్సరముల లెక్కలు అంగీకరించబడెను. నియమావళి సూత్రము 1మరి 33ఇ సవరణ అంగీకరించబడెను 1959-60 బడ్జెటు దృఢపరచబడెను. కార్యనిర్వాహకవర్గ ఎన్నికలలో దిగువ సంఘములవారు ప్రతినిధులుగా ఎన్నుకోబడిరి:

1. పరపతి సంఘము జూపల్లి.
2. పరపతి సంఘము మరికల్.
3. పరపతి సంఘము గుమ్మకొండ
4. రూరల్ బ్యాంకు విడ్జిల్.

మరియు శ్రీరఘునందన్ రెడ్డిగారు పోలెపల్లె వ్యక్తిగత సభ్యులుగా ఎన్నుకోబడిరి.

అంత్యమున అధ్యక్షులు మరికార్యదర్శిగారు సహకార సంఘముల ప్రాధాన్యమును, ప్రత్యేకముగా సహకార మార్కెటింగు సంఘముల ప్రాధాన్యమును తెలిపిరి."

—...

జగ్గయ్యపేట మండల కాంగ్రెసు కమిటీ

జగ్గయ్యపేట అక్టో 7

జగ్గయ్యపేట మండల కాంగ్రెసుకు ఈ క్రింది సభ్యులుగల కార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నుకొనబడెను.

శ్రీయుతులు పామినేనివిశ్వనాథం [అధ్యక్షులు], వోరుగంటి శ్రీరాములుగారు [ఉపాధ్యక్షులు]. జి- వి- ఆర్- సుబ్బారావు [కార్యదర్శి], ఇంటూరికొండలరావుగారు [సహాయకార్యదర్శి]. తుమ్మేపల్లి రామసూర్యప్రకాశరావు గారు (కోశాధికారి)

కార్యవర్గ యితరసభ్యులు: శ్రీయుతులు వి- ఆర్- జి- కె- యమ్- ప్రసాదుగారు, నోములచిన్నసుబ్బయ్య, పర్వతనేని వాగేశ్వరరావు, మహమ్మద్ రఫియుద్దీన్ సాహెబ్, గెల్లాచినలక్ష్మీనారాయణశ్రేష్ఠి, శ్రీమతి సోమవరపు సీతారామమ్మగార్లు.

---...

యాప్రాలలో చక్కెర, గోధుమ కొరత

యాప్రాల, అక్టో 7

యాప్రాల గ్రామములో కనీసం ఒకవెయ్యి ఇండ్లు ఉన్నవి- ఇక్కడ చక్కెర చాలా ఎక్కువ ఖరీదుకు అమ్ముచున్నారు- ఇప్పుడు మా గ్రామములో చక్కెర, పేరు I కిరు- 1- 50 న యాపైసలు చొప్పున అమ్ముతున్నారు కావున ప్రభుత్వమువారు ఈ గ్రామములో లోకధాన్యపు దుకాణము ఏర్పరచి గ్రామవాసులకు చక్కెర గోధుమ సరఫరాచేయుట తగును- [ఓ-వి-]

లేఖావళి

లిపిసంస్కరణ

అయ్యా!

ఆంధ్ర ప్రభుత్వము తెలుగు లిపిని సంస్కరించడానికి ఒక సమితిని నియమించడం ముదావహం ఈసమితి ఈవరకు 4.5 మార్లుహైదరాబాద్‌లో సమావేశమై చర్చలు జరిపినట్లు పత్రికల్లో ప్రకటించినారు. ఆంధ్ర ప్రభుత్వము ఈ సమితి యొక్క పరిమితిని విస్తృతంచేసి తెలుగు,కన్నడ భాషలకు ఏకలిపిని రూపొందించడాన్ని కూడా పరిశీలించవచ్చునని కోరడం ఆంధ్ర ప్రభుత్వంయొక్క విశాలదృక్పథాన్ని సూచిస్తుంది.

తెలుగు కన్నడ లిపులలోవ్యత్యాసం ఏమంత యెక్కువగాలేదు- మైసూరు ప్రాంతానికి సమీపంలో వుండే ఆంధ్రులకు ఈ రెండు లిపులలోవ్యత్యాసమే కనుపించదు. సర్కారు జిల్లాలవారు ఇందులోని సన్నిహితత్వాన్ని రాయలసీమ వాసులు గుర్తించినంతగా తెలిసికోలేరు. ఈ రెండు భాషలకూ ఒకే లిపి సిద్ధించినట్లయితే సుమారు ఆరుకోట్ల ప్రజానీకం మరింత సన్నిహితం కావడానికి దోహదం కాగలదని ఈ సమితి సభ్యులే సమితి ప్రారంభోత్సవ సందర్భంలో తెలియజేసినారు-తెలుగు కన్నడ లిపుల విషయం బాగా తెలిసిన శ్రీరళ్ళగల్లి అనంతకృష్ణశర్మ, పప్పూరు రామాచార్యులుఎం.ఎల్.ఏ. మల్లంపల్లి సోమశేఖరశర్మ, ప్రొ॥ కె. సుబ్బరామప్ప [మైసూరు] గార్లు ఈ రెండు భాషలకు ఏకలిపి యెంతైనా అవసరమని సమితి ప్రారంభోత్సవ సభలో ఉపన్యసించినట్లు పత్రికల్లో చదివినాను-

కాబట్టి ఈ తెలుగు లిపి సంస్కరణ సమితి ఏకలిపి విషయమై ప్రత్యేక శ్రద్ధవహించి ఆంధ్ర ప్రభుత్వము మైసూరు ప్రభుత్వంతో సంప్రదించిఏకలిపి రూపొందించే విషయం కార్యరూపం చేయులాగున సిఫార్సుచేయవలెనని కోరుతున్నాను-

లోగడ పత్రికల్లో ప్రకటింపబడిన వార్తలనుబట్టి అఖిల మైసూరు కన్నడ సాహిత్య పరిషత్తువారు తెలుగు కన్నడ భాషలకు ఏకలిపి కావాలని 195 సం॥ జిల్లాలలో జరిగిన 40 వ మహాసభలో ఏకగ్రీవంగా తీర్మానంచేసినారు- ఆంధ్రసాహిత్య అకాడమీ అధ్యక్షుడున్ను కేంద్ర మంత్రి అయిన బెజవాడ గోపాలరెడ్డిగారు తెంగుపూరులో కన్నడ సాహిత్య పరిషత్తువారు తమకుచేసినసన్మానానికిప్రత్యుత్తరం యిస్తూ తెలుగు కన్నడ భాషలకు ఏకలిపిని రూపొందించడం భారతదేశ భాషలన్నింటికీ ఏకలిపి కావడానికి నాందివంటిదని అన్నారు. మైసూరు ఆంధ్ర ముఖ్యమంత్రిలూ మైసూరు ఆర్థిక మంత్రి ఈఏకలిపి విధానాన్ని స్వాగతంచేస్తూ ఉపన్యసించినట్లు పత్రికల్లో ప్రకటింపబడినాయి.

కాబట్టి ఏకలిపిని రూపొందించేవిషయానికి మైసూరు-ఆంధ్రరాష్ట్రాలలో సుముఖమైన వాతావరణమే వుంటూ వుంది. రెండు ప్రభుత్వాల తరపున నియమింపబడిన ప్రతినిధులు సమావేశమై ఇత్యర్థం చేయడానికి ఉభయ ప్రభుత్వాలు తగిన యేర్పాట్లు చేయవలెనని కోరుతున్నాను.

ఇట్లు

రెడ్డి శంకర్ రెడ్డి

మదకశిర, అనంతపురంజిల్లా

5-10-59

మనియార్డరు మాయం

భువనగిరి, అక్టోబర్ 7

కె. రామయ్య పగిడిపల్లి గ్రామ కోమటి 17-9-59 నాడు భువనగిరి పోస్టుఆఫీసునుండి 25-0 0 రూపాయలు తన కుమారుడైన కె. శేషులు గార్కి ఉస్మాన్ సాహెబ్‌బజార్ ఇంటి నెంబర్ 15-4-186 హైదరాబాదుకు మనియార్డర్ ద్వారా (రసీదు నెంబర్ 3029 గలది)పంపించినాడు కాని ఇంతవరకు తనకుమారునికి మనిఆర్డర్ అందలేదు- ఎన్నిమోసార్లు పోస్టుఆఫీసుకు తిరిగి విసుగుచెంది చివరకుమహబూబునగర్ పోస్టు మోహతమీన్ గారికి మరియు భువనగిరి పోస్టుఆఫీసు వారికి వినతిపత్రము పెట్టుకొనియున్నాడు.

సుల్తానాబాద్ తాలూకాలో పంటల నష్టము

పెద్దపల్లి, అక్టో 7

సుల్తానాబాదు తాలూకాలో ఈ సంవత్సరము అధికవర్షాలవల్ల మొక్కజొన్న, పచ్చజొన్న, పెసరు, వేరుసెనగ మొదలగు పునాస పైర్లు అన్నీ చెడిపోయినవి- రైతులు పెట్టిన విత్తనాలు, వ్యవసాయ ఖర్చులు గూడ తిరిగి రావడము లేదు- ప్రస్తుతము గ్రామాలలో జనుపరిస్థితి ఏర్పడ్డది- ప్రభుత్వము సర్ ఛార్జితోపాటు పునాస శిస్తు రెమిషన్ యివ్వాలని, తకావీ మరియు వ్యవసాయ సహకారసంఘ అప్పులు తగ్గించుటకు వెంటనే నిలిపివేయాలని, రబీ ఉద్యమాన్ని విస్తృత పరచి రైతులకు చేయూతయివ్వాలని కోరబడుచున్నది

కమ్యూనిస్టు పార్టీ ప్రముఖుల రాజీనామా

చైనా దురాక్రమణ దృష్ట్యా ఐదుగురు కమ్యూనిస్టు సర్‌పంచ్‌ల నిర్ణయం

హైదరాబాద్, అక్టో 7

మెదక్ జిల్లాలోని సిద్దిపేట తాలూకాకు చెందిన ఆయిదుగురు కమ్యూనిస్టు పంచాయతీ అధ్యక్షులు కమ్యూనిస్టుపార్టీకి రాజీనామా యిచ్చి కాంగ్రెసులో చేరనట్లు మెదక్ జిల్లా కాంగ్రెసుకమిటీ ఒక ప్రకటన చేసింది- వారిపేర్లు శ్రీయుతులు నర్సింగరావు [బండారం] ఈశ్వరయ్య (తెంకటూరు), ఇబ్రాహీం అలీ (మెట్నిపూర్), లింగారెడ్డి (చెల్లాపూర్), ప్రతాపరెడ్డి (నికిడ్లపూర్).

ఈ నాయకులంతా ఒక సంయుక్త ప్రకటనలో చైనా దురాక్రమణను యిప్పటికీ గమనించని భారతీయ కమ్యూనిస్టుల్ని విమర్శించారు

[ఎ ఎన్-ఎస్]

రాకపోకలు

విద్యా మంత్రి శ్రీ ఎస్ బి పిట్టాలిరామారావు 10వతేదీ ఉదయం వరంగల్ వెళ్ళి అదేరోజు సాయంత్రం తిరిగివస్తారు తిరిగి అక్టోబరు 11 వ తేదీ ఉదయం పాండ్‌నగర్, వనపర్తికి వెళ్ళుతారు తిరిగి సాయంత్రం అయన అక్టోబరు 12వ తేదీ ఉదయం బయలుదేరి విజయవాడ, గూడూరు, తిరుమలై, తిరుపతికి వెళ్ళుతారు. అక్టోబరు 14 వ తేదీన మద్రాసుకు వెళ్ళి అచ్చటినుంచి అక్టోబరు 19 వ తేదీ మధ్యాహ్నం విమానంలో హైదరాబాదుకు తిరిగివస్తారు

ఆకాశవాణి సంగీతపోటీ

కర్ణాటక సంగీతంలో తుది ఫలితాలు

మద్రాసు, అక్టోబరు 7

ఆకాశవాణి సంగీత పోటీ సందర్భంలో ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో కర్ణాటక సంగీతంలో జరిగిన తుదిపోటీలో ఈ క్రిందివారు నెగ్గారు:

శాస్త్రీయ [గాత్ర] సంగీతం: బాలురు లేరు. బాలికలు: మొదటి బహుమతి: జయమణి పి. చారి [బొంబాయి], రెండవ బహుమతి: డి. శాంత [మద్రాసు], లలిత [గాత్ర] సంగీతం: బాలురు: లేరు, బాలికలు: మొదటి బహుమతి: ఎవరికీ రాలేదు. రెండవ బహుమతి: జయమణి పి. చారి [బొంబాయి] వాద్య సంగీతం- చర్మ వాద్యాలు: మొదటి బహుమతి: [మృదంగం] ఆర్. కన్నన్ [తిరుచిరాపల్లి], రెండవ బహుమతి:[ఘటం] డి పాక్ వినాయక్‌రామ్ [మద్రాసు]. వాద్య సంగీతం-తీగె వాద్యాలు: వీణ: యం. సీతాదేవి [తిరువనంతపురం], వయొలిన్: ఎవరూ లేరు.

అంతిమ పోటీకి యీక్రింది వారు న్యాయమూర్తులుగా వ్యవహరించారు: శ్రీయుతులు,ఎస్. బాలసుబ్రహ్మణ్యం [అధ్యక్షులు], ద్వారం వెంకటస్వామి నాయుడు, ఈమని శంకర శాస్త్రి. తిరువెంగాడుసుబ్రహ్మణ్యపిళ్ళై.యం-డి. పార్థసారథి, మయూరం గోవిందరాజు పిళ్ళై, పళని సుబ్రహ్మణ్యంపిళ్ళై. సి- యస్- మార్గుభూపతి, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, కర్ణాటక సంగీత అంతిమ పోటీలో మొత్తం 31 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. --

గోదావరి వరద బాధితులకు ఖమ్మం జిల్లా బోర్డు విరాళం

ఖమ్మం, అక్టోబరు 7

ఖమ్మం జిల్లా బోర్డువారు ఇటీవలి గోదావరివరదల్లో నష్టపడినవారి సహాయార్థం వెయ్యిరూపాయలుమంజూరు చేశారు.

టక్కు ప్రమాదంలో ఒకని దుర్మరణం

సూరత్, అక్టోబర్ 7

గత రాత్రి యిక్కడకు నాల్గు మైళ్ళ దూరంలోగల ఒక గుంటలో ఒక టక్కు పడిపోవడంవలన ఒకరు చనిపోవడం, మరో యిద్దరు గాయపడటం జరిగింది. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వారిని సూరత్ ఆసుపత్రిలో చేర్చారు.

బహుమతి

ఈ ఫొటోలోగల వ్యక్తి శ్రీ బి. హనుమంతరావు వయస్సు 52 సం॥ వల్లగా, లక్కగా వుంటాడు. ఇతను మతి స్థిమితములేక ఇంటినుండి వెళ్ళిపోయినాడు. కావున యెవరికైన కనుపించేయెడల దిగువ అడ్రసుకు తీసుకొని వచ్చిన లేక తెలియపరచే యెడల ఖర్చులతో బహుమతి యివ్వబడును.

మిఠాయి దుర్గయ్య,
H. No. 2499 రంగ్రేజిబజార్,
మహంకాళివీధి, సికింద్రాబాద్.

రేపు సా॥ 2-15 నుండి ప్రారంభం

ముక్కోటి తెలుగు ప్రజల జాతీయ జానపద చిత్రము.

కథలో చాల గొప్పది - సంగీతములో అద్భుతమైనది. వేదాంతం రాఘవయ్య గారి దర్శకత్వం పరిపూర్ణమైనది.

శ్రీ వెంకటరమణ ఫిలిమ్స్

బాలనాగమ్మ

(తెలుగు)

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య

సంగీతం: టి. వి. రాజు. సంభాషణలు: సముద్రాల జూనియర్.

తా॥ అంజలీదేవి, రాజసులోచన, సూర్యకళ, హేమలత, ఎన్. టి. రామారావు. ఎస్. వి. రంగారావు. రేలంగి, సి. ఎస్. ఆర్.

రాజేశ్వర్ - సికింద్రాబాద్ & దీపక్ మహల్ - హైదరాబాద్

ఆటలు 2-15, 6 00 మరియు 9-30 గం॥

రాజరాజేశ్వరి - వరంగల్.

[Nima] శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

వరంగల్ జిల్లా, ములుగు తా॥ మంగపేట గ్రామమున పోలీసు సిబ్బంది వసతిగృహ నిర్మాణముకొరకు సీలువేయబడిన టెండర్లు తే॥ 5-11-1959 మ॥ 2-00 గంటలవరకు సూపరింటెండింగు ఇంజనీయరు వరంగల్ సర్కిలు, వరంగల్ వారి కార్యాలయమున తీసుకొన బడగలవు. టెండరు ఫారము వగైరాలు ది, 20-10-1959 నుండి 3-11-59 వరకు (రెండు దినములు మినహా) సూపరింటెండింగు ఇంజనీయరు, P. W. D వరంగల్ వారి కార్యాలయమునుండి పొందవచ్చును.

ఇందు నిమిత్తము చాలానుద్వారా రు. 12.24 (అమ్మకపు పన్నుతో సహా) యీ క్రింద సదహరించబడిన అకౌంటుహెడ్‌కు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు, P.W.D. (R & B) వరంగల్ గారిపేరట కట్టవలయును. డబ్బు యెట్టి పరిస్థితులయందును వాపసు ఇవ్వబడదు.

మేజరుహెడ్: టి. రెమిటెన్సెస్-క్యాష్ రెమిటెన్సెస్-విథిన్ ఇండియా

Major Head: I. Remittances- Cash Remittances With In India.

మైనరుహెడ్: III అదర్ రెమిటెన్సెస్- P. W. రెమిటెన్సెస్- బిటమ్సు అడ్జస్టబుల్ బై పి. డబ్ల్యు. డి.

Minor Head: III Other Remittances- P. W Remittances- Items adjestable By P. W. D.

పై పనికిగాను కట్టవలసిన ధరావతు రు. 3,97600 ఇట్టి ధరావతును ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు P.W.D (R&B) వరంగల్ గారిపేరట యీ క్రింది అకౌంటు హెడ్‌కు జమకట్టి చాలాను టెండరు వెంట పంపవలెను.

మేజర్ హెడ్: పి. డిపాజిట్సు అండ్ అడ్వాన్సెస్ పి. II డిపాజిట్సు నాట్ బేరింగు ఇంటరెస్టు.

Major Head: P. Deposits and Advances P. II Deposits not bearing interest

Minor Head: Civil & Criminal Court Deposits- E. M. Deposit.

మైనరుహెడ్: సివిల్, క్రిమినల్ కోర్టు డిపాజిట్సు- ఇ. ఎం. డిపాజిట్సు

పని పూర్తిచేయుకాలము 12 మాసములు.

సదరు టెండర్లను అదే దినమున మ॥ 2-30 కి (హైదరాబాదు కాలమానము ప్రకారము) తెరువబడును. ఈ క్రింది అధికారి యే ఒక టెండరుగాని లేక అన్ని టెండర్లుగాని కారణము సూచించకయే నిరాకరించు అధికారము కలిగియున్నారు.

పి. చందర్ రావు,
సూపరింటెండింగ్ ఇంజనీయరు P. W. D
వరంగల్ సర్కిల్, వరంగల్.

Edited Printed and published by N. NarothamReddy M A. for the Golkonda Publications Ltd. at the Golkonda Patrika Printing Press Hy'bad (A.P)